సుబ్బయ్య హోంకేర్ సర్వీస్ Hyd లో శ్రీమంతుల ఇండ్లలో ముసలి వారికి సేవచేయుటకు, ఇంటి/ వంటపని, పిల్లలను చూసుకొనుటకు స్త్రీ/పు కావలెను. భో+వ+ జీతం 16-18 వేలు. ✆ 9059654333, 9059754333.

చెన్నైనందు పనిచేయుటకు బిర్యానీ మాస్టర్ కావలెను. Hyd & ఆంధ్రా స్టైల్ బిర్యానీ, వెజ్ & నాన్‌వెజ్ కర్రీస్, చైనీస్ ఐటమ్స్, తందూరి, గ్రిల్ మంచి జీతం + భోజనం + వసతి ✆ 99599 74714.

ప్రముఖ FMCG డిస్ట్రిబ్యూషన్ ఆఫీస్ నందు పని చేయుటకు అనుభవం గల సూపర్‌వైజర్ కమ్ డేటా ఎంట్రీ చేయగలవారు కావలెను. రాజమండ్రి Cont: 98495 99582.

అకౌంటెంట్ కావలెను. యూత్స్ స్వచ్ఛంద సేవా సంస్థకు అకౌంటెంట్ మరియు కంప్యూటర్ ఆపరేటర్, రాజమండ్రియందు హుకుంపేట ఆఫీస్‌నందు పనిచేయుటకు అనుభవము కలిగిన వ్యక్తులు కావలెను. అర్హతలు: MS Office మరియు Tally ERP9 నందు కనీసం 3 సంవత్సరములు అనుభవం కలిగి ఉండాలి. డిగ్రీ పాసై ఉండాలి. Ph: 76609 86227, చివరి తేది: 20-10-2024.

మండలాల వారీగా 10 రూ. నాన్‌వెజ్ పచ్చళ్ళు మార్కెటింగ్ చేయుటకు సేల్స్‌మేన్ కావలెను. జీతం: 20,000/- (టార్గెట్ బేస్) TA + DA. Cell: 86396 49728.

WANTED
A multicrore Organisation requires
ASSISTANT GENERAL MANAGERS, CHIEF MANAGERS - M/F 40+
Prefer: Result Oriented Dynamic Persons with Ambition to Earn More.
Salary + Incentives
C.V.SATYANARAYANA
District Forest Officer (Rtd.)
D.No.80-03-01/5, J.N.Road, RJY
94411 23957
70936 59282

రాజమండ్రి KEEL వ్యాపార సంస్థకుజాతీయ, అంతర్జాతీయ స్థాయి వ్యాపారాలలో అనుభవం కల ఇంగ్లీషులో మాట్లాడగలవారు కావలెను. Qlf: Any Business Degree, ఆకర్షణీయమైన జీతం. ✆ 89195 49175.

అన్నవరంలో మా హోటల్‌నందు పనిచేయుటకు వంట మాస్టర్స్ కావలెను. (టీ, టిఫిన్స్, Veg మీల్స్ చేయుటకు). Cont: 81211 12239, 78930 55772.

శ్రీనివాస హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పురుషులు/ నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును. Hyd. లో. ✆ 6301330889, 6300799407.

కాకినాడ, జవహర్‌వీధి, ఎస్.ఆర్.పెట్స్ జోన్‌లో పనిచేయుటకు కంప్యూటర్ అనుభవం కలిగిన యువకులు కావలెను. (టైమింగ్స్: 10-9.30). Cont: ✆ 99853 78767.

సూపర్‌వైజర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. Cont: రంగ డిజిటల్స్, శశికాంత్ నగర్, కాకినాడ, సెల్: 91339 59999, 94904 49999.

రాజమండ్రి & కాకినాడ ప్రముఖ కలెక్షన్ ఏజెన్సీ నందు పనిచేయుటకు కలెక్షన్ & రికవరీ ఎగ్జిక్యూటివ్స్ మరియు టీం లీడర్స్ కావలెను. DRA సర్టిఫికెట్స్ ఉన్నవారికి ప్రాధాన్యత. సంప్ర: 99634 07777.

Hyd లో పనిచేయడానికి వెజ్/ నాన్‌వెజ్ మాస్టర్లు (జీ: 25 వేలు) కటింగ్ మాస్టర్ (జీ: 15 వేలు) హెల్పర్లు భార్యాభర్తలు (జీ: 23 వేలు) కావలెను. ఫ్రీ రూం, భోజనం. మైథిలీ క్యాటరింగ్. 9493931224, 7386951320.

కాకినాడ, రాజమండ్రి మరియు పరిసర పట్టణాల నుండి షాప్ టూ షాప్ సేల్స్ కొరకు ఫీల్డ్ సూపర్‌వైజర్స్ కావలెను. సంప్రదించండి. ✆ 62816 98289, జీతం: 12,000 నుండి.

WANTED
- Project Manager
- Civil Engineer
- Civil Supervisor

B.E/ B.Tech/ Diploma With Relevant Exp in Railway Projects
Koneru Constructions Pvt.Ltd. Patamata,Vijayawada-8
Cell/Whatsapp: 93900 40925
koneruconstructionspvtltd@gmail.com

కంప్యూటర్ టచ్ ఉన్నవారికి మంచి సొంత ఉపాధి అవకాశం. సంప్రదించు సమయం సా॥ 7 గం॥ల నుండి 10 గం॥ వరకు. Cont: 99491 25425.

వైజాగ్ దగ్గర మా డెయిరీ ఫామ్‌లో ఉండి పాలు తీయుటకు, ఆవుల సంరక్షణ చేయుటకు భార్యాభర్తలు కావలెను. ఉచిత గృహం, పాలు ఇచ్చి. Rs. 20,000/- నెలకు ఇవ్వబడును. ✆ 9347133239.

హైదరాబాదులో ఇంట్లో వంట పని చేయుటకు వంట మనిషి కావలెను. మంచి జీతం + అకామిడేషన్ + భోజనం కలదు. సంప్ర: 9100954953.

రాజమండ్రిలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేయుటకు డిగ్రీ పాస్/ ఫెయిల్ అయిన మగవారు కావలెను. రాజమండ్రి లోకల్‌వారు సంప్రదించండి. ✆ 93463 35296, 93475 67631.

కాకినాడలో ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీస్‌లో పనిచేయుటకు టెలీకాలర్స్ మరియు డోర్ టు డోర్ బ్రోచర్స్ పంచిపెట్టుటకు బాయ్స్ కావలెను. ✆ 96188 98145.

తుని, అన్నవరం, కత్తిపూడి Paytmలో పనిచేయుటకు సేల్స్ ఆఫీసర్ కావలెను. Q: 10th, ఇంటర్. నెలకు 30,000/- సంపాదించుకోవచ్చు. బైక్, స్మార్ట్ ఫోన్ తప్పనిసరి. ✆ 92995 09299.

ACCOUNTING

సీనియర్ అకౌంటెంట్ దగ్గర వర్క్ చేయుటకు అసిస్టెంట్ అకౌంటెంట్స్ కావలెను. Qlf: డిగ్రీ & టాలీ, కంప్యూటర్ బేసిక్ నాలెడ్జి. రాజమండ్రి లోకల్‌లో ఉన్న ఫ్రెషర్స్‌కి ప్రాధాన్యత. ✆ 99664 38377.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5.35 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.



ముఖ్య అతిథులతో విజేతలు

నన్నయలో భారత్-2047 కార్యక్రమాలు

నన్నయ విశ్వవిద్యాలయం, (రాజానగరం): కన్యాకుమారి వివేకానంద కేంద్రం రాజమహేంద్రవరం శాఖ, నన్నయ విశ్వవిద్యాలయం సహకారంతో భారత్ 2047 'అవర్ విజన్ - మై మిషన్' అనే కార్యక్రమాన్ని శనివారం నన్నయ విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. ఇందులో భాగంగా మహా విద్యాలయ సంపర్క్ అనే కార్యక్రమంలో 'యువత అభివృద్ధి' అంశంపై పునశ్చరణ కార్యక్రమం, పేపర్ ప్రజంటేషన్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు విశ్వవిద్యాలయ కళాశాలల నుంచి 70 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ అయ్యారు. మొత్తం 15 బృందాలుగా, భారత్ 2047 లక్ష్యంగా యువత పాత్ర గురించి వివిధ అంశాలలో ప్రజంటేషన్ ఇచ్చారు. కార్యక్రమాల ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా వీసీ ఆచార్య వై. శ్రీనివాసరావు పాల్గొని ఆయా పోటీలలో విజేతలకు బహుమతులు అందించారు. పి. వెంకటేశ్వరరావు, ఎ. విజయదుర్గ, రఘుభూషణం, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్ళలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	11,500
పాతకాయ: గండేరా	17,500
గటగట	15,500
కొత్తకాయ: గండేరా	16,500
గటగట	14,500
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	14,000-15,000
కొత్త (పచ్చి) కాయ	13,500-14,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	3,750
కిలో	260

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	120-00
రిటైల్ లైవ్	142-00
డ్రెస్డ్	206-00
స్కిన్‌లెస్	234-00

92.7 FM Rajamahendravaram 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
టెస్ట్ డ్రైవ్	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈ వారం సినిమా	మ॥ 2 - సా॥ 5
ఇ-టాప్ 20	సా॥ 5 - రా॥ 7
హాష్‌ట్యాగ్	రా॥ 7 - రా॥ 9
ఈస్టార్-మీస్టార్	రా॥ 9 - రా॥ 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 10 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

'మహా' నైవేద్యం



గోకవరం వీరభద్రపురంగడెలో కొలువై ఉన్న దుర్గాదేవి ఆలయం వద్ద దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా మూడోరోజు శనివారం అమ్మవారు భక్తులకు అన్నపూర్ణాదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. గ్రామస్థులు, ఆర్యవైశ్య మహిళా సంఘ సభ్యులు అమ్మవారికి 108 రకాల పిండి వంటలను నైవేద్యంగా సమర్పించారు. అమ్మవారి సన్నిధిలో మహిళా భక్తులు పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. - న్యూస్‌టుడే, గోకవరం

ట్రిపుల్‌ఐటీ విద్యార్థులకు దసరా సెలవులు

వేంపల్లె: రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక, సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ) పరిధిలోని ఇడుపులపాయ, నూజివీడు, ఒంగోలు, శ్రీకాకుళం ట్రిపుల్‌ఐటీ విద్యార్థులకు ఆదివారం నుంచి ఈ నెల 13 వరకు దసరా సెలవులు ప్రకటించారు. ఈ మేరకు ఆయా ట్రిపుల్‌ఐటీల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు శనివారం స్వగ్రామాలకు బయలుదేరారు. ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీకి సంబంధించిన బస్సులతో విద్యార్థులను వేంపల్లె వరకు తరలించారు. అలాగే క్యాంపస్ నుంచి కడప, పులివెందుల, రాయచోటి, అనంతపురం, తిరుపతికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. సెలవుల తర్వాత విద్యార్థులు ఈ నెల 14న క్యాంపస్‌లకు చేరుకోవాలని ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ఆచార్య సంధ్య అమరేంద్రకుమార్ పేర్కొన్నారు.

అప్రమత్తతే.. భక్తులకు రక్ష

● రాత్రి వేళ పాదయాత్ర విరామంతో మేలు ● జాతీయ రహదారిపై వాహనాలు ఢీకొని ప్రమాదాలు

న్యూస్‌టుడే - తుని, తుని పట్టణం

దసరా వేడుకలు ప్రారంభమైన నేపథ్యంలో వేలాది మంది భక్తులు భవానీ దీక్షలు చేపట్టారు. విజయవాడ అమ్మవారి దర్శనానికి పాదయాత్ర చేస్తుంటారు. ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల నుంచి వందలాది మంది జిల్లా మీదుగా నడకసాగిస్తుంటారు. తుని, అన్నవరం, కత్తిపూడి, జగ్గంపేట, రాజానగరం, దివాన్‌చెరువు మీదుగా రోజుకు సుమారు 30-40 కిలోమీటర్లు ప్రయాణించి విజయవాడ చేరుకుంటారు. దసరా నవరాత్రుల్లో అమ్మవారిని దర్శించుకోవడానికి ప్రణాళిక చేసుకుంటున్నారు. అలాగే అయ్యప్పస్వామి, వెంకటేశ్వరస్వామి, సాయిబాబా, వినాయకస్వామి మాలధారులు ఆయా ప్రాధాన్య రోజుల్లో దీక్ష విరమించేందుకు ఆలయాలకు వెళ్తుంటారు. భక్తి పారవశ్యంతో ఆయా గుళ్లు వేస్తున్న మాలధారులకు కొన్ని సందర్భాల్లో అనుకోని రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదం మిగులుస్తోంది.

● 2022 డిసెంబరు 3న విజయవాడ అమ్మవారి దర్శనానికి నడిచి వెళ్తున్న భవానీ భక్తులపైకి అతివేగంగా కారు దూసుకుపోయింది. శ్రీకాకుళం జిల్లా జి.సిగడం మండలం పెనసాం గ్రామానికి చెందిన కొందరు భవానీ భక్తులు తుని పట్టణ పరిధిలోకి ఉదయం 6 గంటలకు చేరారు. అతివేగంగా వచ్చిన కారు వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఇద్దరు భక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు త్రుటిలో తప్పించుకున్నారు.

● గతంలో అమ్మవారి దర్శనం ముగించుకుని భక్తులు బొలేరో వాహనంలో వెళ్తుండగా యలమంచిలి వద్ద బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. మరికొంత మంది గాయపడ్డారు.

● తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం అచ్చియ్యపాలెం వద్ద జాతీయ రహదారిపై కాలినడకన వెళ్తున్న భవానీ భక్తులను వెనుక నుంచి వచ్చిన లారీ ఢీకొంది. అనకాపల్లి జిల్లా ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధి అగ్రహారం గ్రామానికి చెందిన గొర్రెల నానాజీ(29) అక్కడికక్కడే మృతిచెందారు. అదే గ్రామానికి చెందిన మోటూరు లక్ష్మణరావు, సుందరపు లక్ష్మణ్, గొర్రెల శ్రీను స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ ఘటన 29.12.23న జరిగింది. స్వగ్రామం నుంచి విజయవాడ కనకదుర్గమ్మ గుడికి వెళుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది.

ఈ జాగ్రత్తలు అవసరం

✦ జిల్లాలో జాతీయ రహదారిపై ఎక్కువ సర్వీసు రోడ్డు లేదు. జాతీయ రహదారిపైనే, పక్కనే నడక సాగిస్తుంటారు. వాహనాలు పక్కనుంచి దాటి వెళ్లే సమయంలో ప్రమాదాలకు ఆస్కారం ఉంది.

✦ బృందాలుగా పాదయాత్ర చేసే సమయంలో ఒకరిద్దరు చొప్పున వెనుక వెనుక నడవసాగిస్తే మంచిది. ఎక్కువ మంది రోడ్డుపై పక్కపక్కనే నడిస్తే ఇబ్బందులు ఎదురవుతాయి.

✦ వీలైన పక్షంలో పాదయాత్ర ముగించిన ద్వారంలో ఆలయాలు, తదితర సురక్షితమైన ప్రదేశాల్లో విశ్రాంతి తీసుకోవడం మేలు. ఉదయం వెలుతురు వచ్చిన తర్వాత తిరిగి యాత్ర ప్రారంభించాలి.

✦ వాహన చోదకులు దూరం నుంచే గుర్తించేలా బ్యాగులకు లేదా చొక్కాలకు రేడియం స్టిక్కర్లు ఉంటే ఉపయోగకరంగా ఉంటుంది.



2022 డిసెంబరు 3న భక్తులపైకి కారు దూసుకెళ్లిన సీసీ కెమెరా దృశ్యాలు (పాత చిత్రాలు)

✦ చాలా మంది భక్తులు ఆటోలు, చిన్న వాహనాలు, లారీలపై కిక్కిరిసి కూర్చుని రాకపోకలు సాగిస్తుంటారు. ఇది అత్యంత ప్రమాదకరం.

✦ కొంత మంది భక్తులు ఫోన్లలో మాట్లాడుకుంటూ, చెవిలో హెడ్ ఫోన్లు పెట్టుకుని భక్తి పాటలు వింటూ ముందుకు సాగుతుంటారు. ఇలాంటి సమయంలో వెనుక వచ్చే వాహనాల వారు హారన్ మోగించినా వినిపించే అవకాశం ఉండదు. భక్తులు ఇలా చేయకూడదు.

బృందాలుగా వెళ్తే రక్షణ కల్పిస్తాం

విజయవాడ అమ్మవారి దర్శనానికి పాదయాత్ర చేపడుతుంటే బృందాలుగా వెళ్లే భక్తులు తమకు సమాచారం ఇస్తే వారికి రక్షణ కల్పిస్తాం. హైవే పెట్రోలింగ్ పోలీసు వాహనాల ద్వారా రక్షణ కల్పిస్తాం. భక్తులు మాలధారులు జాతీయ రహదారిపై నడిచే సమయంలో అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ఏమైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి.

- చెన్నకేశవరావు, రూరల్ సీఐ, తుని

ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పొద్దు

రాజమహేంద్రవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారానికి ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని అధికారులకు కలెక్టర్ ప్రశాంతి సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీల పరిష్కారంలో జాప్యం జరిగితే ఉపేక్షించేది లేదని, క్షేత్రస్థాయి అధికారులు వ్యక్తిగత బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో శాఖల వారీగా పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కార పరిస్థితిపై శనివారం ఆమె సమీక్షించారు. రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల పరిధిలో ప్రతి వారం అత్యధిక అర్జీలు వస్తున్నాయన్నారు. అదేస్థాయిలో వాటిని పరిష్కరించే విషయంలో మండల స్థాయిలో అధికారుల వ్యక్తిగత పర్యవేక్షణ అవసరమన్నారు. డివిజన్, మండల స్థాయిలో పరిష్కారమయ్యే అర్జీలు కూడా కలెక్టరేట్‌కు వస్తున్నాయని, క్షేత్రస్థాయిలో కార్యాలయాల్లో వాటి పరిష్కారంపై సందేహాలు ఉన్నందునే ప్రజలు కలెక్టరేట్‌కు వస్తున్నారని అన్నారు. భూ సమస్యకు సంబంధించి మండల పరిధిలో వచ్చిన అర్జీని ఎందుకు పెండింగ్‌లో ఉంచాల్సి వచ్చిందని పెరవలి తహసీల్దారును ప్రశ్నించి, వ్యక్తిగతంగా వివరణ కోరారు. ఆయా శాఖల పరిధిలోని పెండింగ్ అర్జీలపై సంబంధిత క్షేత్రస్థాయి అధికారులను ప్రశ్నించారు.



అధికారులను ప్రశ్నిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

పెండింగ్‌లో 763 అర్జీలు... జిల్లాలో 763 అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిలో 72 గంటల్లోగా పరిష్కరించాల్సినవి 21, నాలుగు నుంచి తొమ్మిది రోజుల్లోగా పరిష్కరించాల్సినవి 78, పది రోజుల్లోగా పరిష్కరించాల్సినవి 650 ఉన్నాయని కలెక్టర్ చెప్పారు. నూటికి నూరు శాతం అర్జీలకు పరిష్కారం చూపాలని ఆదేశించారు.

బాలలు విద్యకు దూరం కాకూడదు



శిరస్త్రాణం అందిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత

దానవాయిపేట (రాజమహేంద్రవరం): ప్రాథమిక విద్యకు దూరమవుతున్న బాలలను గుర్తించి, వారిని బడికి పంపే దిశగా చర్యలు ముమ్మరం చేయాలని ఉమ్మడి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పేర్కొన్నారు. బాలల హక్కుల పరిరక్షణ, కనిపించకుండా పోయిన బాలల కోసం వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థలతో డీఎల్ఎస్ఏ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ బడి ఈడు పిల్లలంతా విద్యాభ్యాసానికి దూరం కాకుండా చూడాలన్నారు. వారి హక్కులకు భంగం కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. డీఎల్ఎస్ఏ కార్యదర్శి కె.ప్రకాష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

● యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా సహకారంతో పలువురు ప్లీడర్ల గుమస్తాలకు న్యాయమూర్తి చేతులు మీదుగా శిరస్త్రాణాలు పంపిణీ చేశారు.

జిల్లా అగ్నిమాపక ఉద్యోగుల సంఘం ఎన్నిక


మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అగ్నిమాపక శాఖ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడిగా యాతం సతీష్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నియ్యారు. శనివారం కాకినాడ ప్రభుత్వ డ్రైవర్స్ అసోసియేషన్ భవనంలో సంఘ కార్యవర్గ సమావేశం జరిగింది. ఎన్నికల అధికారిగా పి.బాలకృష్ణ, సహాయ ఎన్నికల అధికారులుగా గణేష్, సప్తగిరి, పీవీవీ సత్యనారాయణ పర్యవేక్షణలో నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడిగా సతీష్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా రామకృష్ణదొర, కార్యదర్శిగా జీవీ మోహన్, జాయింట్ సెక్రటరీగా ఆకుల నరేష్‌కుమార్, కోశాధికారిగా సుబ్రహ్మణ్యం, సలహాదారుగా మురళీకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కమిటీకి జిల్లా అగ్నిమాపక అధికారి వి.సుబ్బారావు, అభినందనలు తెలిపారు. సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కె.చంద్రశేఖర్, నాయకులు కేఎస్ఎన్ మూర్తి, డీఎల్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యులు

కార్యకర్త వైద్యానికి మంత్రి లోకేశ్ హామీ

టి.నగర్(రాజమహేంద్రవరం): పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకు ఎప్పుడూ అండగా నిలుస్తామని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. రాజమహేంద్రవరం గ్రామీణ మండలం కాతేరు గ్రామానికి చెందిన తెదేపా కార్యకర్త సానబోయిన రాంబాబుకు లివర్ సమస్య తలెత్తగా.. విషయం తెలుసుకున్న లోకేశ్ వైద్య సేవలపై హామీ ఇచ్చారు. పార్టీ నాయకురాలు జాహ్నవి గంగిన మూడు రోజుల క్రితం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 లక్షల వరకూ ఖర్చవుతుందన్నారు. స్పందించిన మంత్రి లోకేశ్ వైద్య సేవలపై హామీ ఇస్తూ తిరిగి పోస్ట్ చేశారు. తక్షణం బాధితుడిని మంగళగిరి పార్టీ కార్యాలయానికి తీసుకు రావాలని సమాచారం ఇచ్చినట్లు జాహ్నవి తెలిపారు.



లోకేశ్ స్పందించి ఎక్స్‌లో పెట్టిన పోస్ట్

రాష్ట్రంలో ఎన్‌సీసీ అకాడమీ ఏర్పాటుకు కృషి

డిప్యూటీ డైరెక్టర్ జనరల్, ఎయిర్ కమోడోర్ వి.ఎం.రెడ్డి

రాజానగరం, న్యూస్‌టుడే: రాష్ట్ర విభజన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేకంగా ఎన్‌సీసీ అకాడమీ ఏర్పాటుకు తీవ్రంగా కృషి చేస్తున్నామని.. ఇందుకోసం కాకినాడ, తిరుపతి, కడప, గుంటూరులో ఉన్న ఎన్‌సీసీ డైరెక్టరేట్లను సందర్శించామని ఎన్‌సీసీ ఏపీ, తెలంగాణ రాష్ట్రాల డిప్యూటీ డైరెక్టర్ జనరల్, ఎయిర్ కమోడోర్ వి.మధుసూదనరెడ్డి (వి.ఎం.రెడ్డి) తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా గైట్ విద్యాలయంలో నిర్వహిస్తున్న ఎన్‌సీసీ ప్రత్యేక జాతీయ సమైక్యతా శిబిరాన్ని శనివారం ఆయన సందర్శించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలకు అకాడమీ లేదని, దీనివల్ల విద్యార్థులకు అవకాశాలు తగ్గిపోతున్నాయన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలు ఎన్‌సీసీ అకాడమీల ఏర్పాటుకు సూత్రప్రాయంగా అంగీకరించాయన్నారు. స్థల ఎంపిక కోసం కృషి చేస్తున్నామన్న ఆయన.. ఏర్పాటైతే అకాడమీలోనే ఆయుధ శిక్షణ, పరేడ్ గ్రౌండ్ తదితర సౌకర్యాలు ఏర్పాటవుతాయన్నారు. అలాగే, ప్రీ రిపబ్లిక్ డే క్యాంపులు ఇప్పటికే ప్రారంభమైనట్లు చెప్పారు. రెండోదశ ఎంపిక ఈ నెల 15న హైదరాబాద్‌లో నిర్వహించనున్నామని.. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 500 మంది హాజరైతే, వారిలో నుంచి 124 మందిని మాత్రమే ఎంపిక చేయాల్సి ఉంటుందన్నారు. ఉమ్మడి ఏపీగా ఉన్నపుడు 124 మందిని ఎంపిక చేసేవారని, రెండు రాష్ట్రాలకు వేర్వేరుగా అకాడమీలు లేక విభజనానంతరం కూడా అదే సంఖ్యనే కొనసాగించాల్సి వస్తోందన్నారు. గుంటూరులో డైరెక్టరేట్ భవనం అద్దె ప్రాతిపదికన ఉందని.. తిరుపతిలో ఎన్‌సీసీ నగర్‌లో ఉన్న స్థలాన్ని డైరెక్టర్ జనరల్ సందర్శించారన్నారు. అయితే, అక్కడ క్యాడెట్లు ఉండటానికి భవనాలు అనువుగా లేవని.. సుమారు రూ.16 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుందని సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. కడపలో 99 సంవత్సరాలకు భూమి లీజుకు అందగా.. .విద్యార్థులు ఉండటానికి ఇక్కడ భవనం అవసరమన్నారు. ప్రత్యేక అకాడమీ ఉంటే రాష్ట్రానికి అనేక ప్రయోజనాలుంటాయని ఆయన వివరించారు.



ఉత్సాహంగా అథ్లెటిక్స్ పోటీలు



క్రీడాకారుడి హైజంప్

శ్యామలాసెంటర్(రాజమహేంద్రవరం): రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలు తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో సందడిగా సాగుతున్నాయి. జిల్లా అథ్లెటిక్స్ సంఘం ఆధ్వర్యంలో రెండోరోజు శనివారం అండర్-16, 18, 20 విభాగాల్లో లాంగ్ రన్, 4×100, 4×400 రిలే, మిక్స్‌డ్ రిలే పోటీలు, జావెలిన్ త్రో, లాంగ్‌జంప్, హైజంప్ విభాగాల్లో పోటీలు జరిగాయి. విజేతలకు సంఘ కార్యదర్శి ఎస్.శివకుమార్, పాఠశాలల క్రీడల మాజీ కార్యదర్శి సింహాద్రిరావు తదితరులు బహుమతులు అందజేశారు.



అండర్-20 4×400 రిలే విభాగంలో విజేతలు

విజేతలు వీరే: అండర్-20 విభాగంలో కాకినాడ జిల్లాకు చెందిన సీహెచ్ వెంకటరమణ 110 మీటర్ల హర్డిల్స్‌లో ద్వితీయ, 400 మీటర్ల హర్డిల్స్‌లో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. అయిదు కిలోమీటర్ల పరుగులో తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ఎం.అనుపమ ప్రథమస్థానంలో నిలిచారు. అండర్-16 విభాగం 60 మీటర్ల పరుగులో కాకినాడ జిల్లాకు చెందిన ఎల్.హన్నా ఎలిజిబెత్ ద్వితీయ, జావెలిన్‌త్రోలో ఎస్.చాందిని ప్రథమ స్థానాలు పొందారు.

మార్కెట్‌లోకి నిస్సాన్ న్యూ మాగ్నైట్



వాహనంతో కంటిపూడి గ్రూప్ సంస్థల ప్రతినిధులు

దానవాయిపేట(రాజమహేంద్రవరం): ప్రముఖ కార్ల సంస్థ నిస్సాన్.. న్యూ మాగ్నైట్ ఎస్‌యూవీ వాహనాన్ని జిల్లా మార్కెట్‌లోకి విడుదల చేసింది. రాజమహేంద్రవరంలోని జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న కంటిపూడి నిస్సాన్ షోరూమ్‌లో కంటిపూడి గ్రూప్ ఛైర్మన్ సర్వారాయుడు చేతుల మీదుగా శనివారం వాహనాన్ని విడుదల చేశారు. సంస్థ జీఎం సూర్య మాట్లాడుతూ గడిచిన నాలుగేళ్లుగా మార్కెట్లో 1.50 లక్షల విక్రయాలతో ఈ కారు ఆధిపత్యం సాగిస్తోందన్నారు. న్యూ మాగ్నైట్‌లో 20 ప్లస్ ఇన్ సెగ్మెంట్ ఫీచర్స్, 55 ప్లస్ సేఫ్టీ ఫీచర్స్ ఉన్నాయన్నారు. కంటిపూడి గ్రూప్ ఎండీ కె.వినయ్‌బాబు, ఎం.జగన్, సీహెచ్ సత్యనారాయణ మూర్తి(చినబాబు), కె.మన్మోహన్‌రామ్, హరి తదితరులు పాల్గొన్నారు.

లిటరరీ క్లబ్ ఘటనపై మానవహక్కుల సంఘానికి ఫిర్యాదు

చాగల్లు, కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: హైకోర్టు అనుమతులు ఉన్నాయని చెబుతున్నా దౌర్జన్యంగా ప్రత్యేక పోలీసులు తమ క్లబ్‌పై దాడి చేయడంపై మానవ హక్కుల సంఘ కార్యాలయానికి ఫిర్యాదు చేసినట్లు లిటరరీ క్లబ్ గౌరవాధ్యక్షుడు పరిమి హరిచరణ్ తెలిపారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. కొవ్వూరు లిటరరీ క్లబ్‌లో శుక్రవారం సాయంత్రం రమ్మీ ఆడుతున్న వృద్ధులపై దాడి నేపథ్యంలో కర్నూలులోని మానవ హక్కుల సంఘ కార్యాలయానికి ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేశామన్నారు. వృద్ధులు కాలక్షేపం కోసం రమ్మీ ఆడుకునేందుకు హైకోర్టు క్లబ్‌కు అనుమతులు ఇచ్చిందని, వాటిని ఉల్లఘించి, దాడికి పాల్పడి తమ హక్కులకు భంగం కలిగించారని, ఈ దాడి నేపథ్యంలో పంతాడ సత్తిబాబు అనే సభ్యుడు పైఅంతస్తు నుంచి కింద పడి ప్రాణాపాయ స్థితిలో ఉన్నారన్నారు. క్లబ్ అటెండర్ సుభాష్ చంద్రబోస్ కాలు విరిగి చికిత్స పొందుతున్నారన్నారు. మఫ్టీలో వచ్చిన ప్రత్యేక పోలీసు బృందాన్ని క్లబ్ సిబ్బంది మీరు ఎవరని ప్రశ్నించగా దుర్భాషలాడుతూ, తోసుకుంటూ దాడికి తెగబడ్డారన్నారన్నారు. సిబ్బందిపై దుర్భాషలాడిన ఘటనపై ప్రైవేటు కేసు పెట్టనున్నట్లు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం ప్రారంభం



మాట్లాడుతున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు విశ్వేశ్వరరెడ్డి

దేవీచౌక్: రాజమహేంద్రవరం మున్సిపల్ కాలనీలోని మున్సిపల్ పార్కు ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయాన్ని శనివారం కార్యకర్త దుద్దుకూరుకి రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ త్వరలో గ్రామ, వార్డు స్థాయి నుంచి కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ నగర అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్, మార్టిన్ లూథర్, అరిగెల అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

నాయకుల మధ్య వాగ్వాదం

కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కుర్చీ కోసం ఇద్దరు నాయకుల మధ్య వివాదం కొట్టుకునే దాకా వెళ్లింది. సమావేశం ప్రారంభానికి ముందే కొందరు నాయకులు పార్టీ జిల్లా అధ్యక్షుడి పక్కన కూర్చోవడం వివాదానికి దారి తీసింది. నాయకుడు వడయార్ ముందే కూర్చోగా మరో నాయకుడు నగర కాంగ్రెస్ అధ్యక్షుడి కోసం పక్కకు జరగమనడంతో మాటామాట పెరిగింది. దీంతో బాలేపల్లి మురళీధర్ కల్పించుకోగా వాగ్వాదం పెరిగి ఒకరిపై ఒకరు చేయి విసురుకునే పరిస్థితి ఏర్పడింది. నాయకులు సర్దిచెప్పడంతో వివాదం సద్దుమణిగింది.

రాజమహేంద్రవరం

డీఆర్వోను కలిసిన ఉద్యోగుల సంఘ సభ్యులు

కడియం, న్యూస్‌టుడే: ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా రాజమహేంద్రవరం రెవెన్యూ డివిజనల్ అధికారిగా కృష్ణనాయక్ పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఆ సందర్భంగా డివిజన్ రెవెన్యూ సంఘం అధ్యక్షుడు ఎ.శ్రీనివాసరావు, కార్యదర్శి చోడి ఆదినారాయణ, జిల్లా సంయుక్త కార్యదర్శి పి.శంకరరావుతో పాటు కోరుకొండ మండల రెవెన్యూ సిబ్బంది ఆయన్ను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

సినిమాలు: దానవాయిపేట: శ్యామల, రాజా, వీఎస్ మహల్, అశోక, కుమారి, సూర్యప్యాలస్, అప్సర: దేవర, అనుశ్రీ: స్వాగ్, సూర్యమినీ: దక్షిణ, శివజ్యోతి: రామ్‌నగర్ బన్నీ, స్వామి: జోకర్, రంభ: కలి, ఊర్వశి: సత్యం సుందరం, మేనక: మత్తు వదలరా–2, మిస్టర్ సెలబ్రిటీ(రెండు ఆటలు).

ఎన్‌సీసీతో దేశభక్తి

రాజానగరం: ఎన్‌సీసీతో విద్యార్థి దశలోనే పిల్లలకు దేశభక్తి, సమైక్యతాభావం పెంపొందుతుందని ఎన్‌సీసీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ - డైరెక్టరేట్, ఎయిర్ కమోడర్ వి.ఎమ్.రెడ్డి అన్నారు. గైట్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక జాతీయ సమైక్యతా శిబిరాని శనివారం ఆయన సందర్శించారు.



కోటిలింగాల రేవు వద్ద నిర్మాణాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

పుష్కరాల నాటికి శోభాయమానంగా..

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: రానున్న పుష్కరాల నాటికి కోటిలింగాల ఘాట్‌ను శోభాయమానంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. ఘాట్‌ను శనివారం సందర్శించిన ఆయన నిర్మాణంలో ఉన్న ఫుడ్ కోర్టులు, దుకాణాలను పరిశీలించారు. తెదేపా హయాంలోనే గతంలో ఘాట్‌ను విస్తరించామని, ఈసారి మరింతగా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు మెరుగుపరుస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఎస్ఈ పాండురంగారావు, ఇంజినీర్లు పాల్గొన్నారు.



కళాకారిణుల అభినయం

అలరించిన నృత్య ప్రదర్శన

రాజమహేంద్రవరం సాంస్కృతికం: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సరస్వతీఘాట్ వేదికపై శనివారం రాత్రి జరిగిన సాంస్కృతిక ప్రదర్శన అలరించింది. అడ్డాల నాగేశ్వరరావు నిర్వహణలో శ్రీబాల రాజరాజేశ్వరి కూచిపూడి నృత్యాలయం విద్యార్థుల సంప్రదాయ నృత్య ప్రదర్శనలు కనువిందు చేశాయి. అన్నమాచార్య, పురందరదాసు కీర్తనలు, గణపతి తాళం, భామాకలాపం, వినాయక కౌతం ప్రదర్శనలతో కళాకారులు ఆకట్టుకున్నారు.



పతకాలు సాధించిన విద్యార్థులు

ఆర్చరీ పోటీల్లో ప్రతిభ

దానవాయిపేట(రాజమహేంద్రవరం): విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో ప్రతిభ చూపాలని లారెల్ హై గ్లోబల్ స్కూల్ డైరెక్టర్ సుంకర రవికుమార్ పేర్కొన్నారు. ఇటీవల తమిళనాడు రాష్ట్రంలో జరిగిన సీబీఎస్ఈ జోనల్ ఆర్చరీ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు పతకాలు సాధించారన్నారు. తొమ్మిదో తరగతి విద్యార్థి కుదప వెంకట ప్రద్యుమ్న 50 మీటర్ల విభాగంలో స్వర్ణ పతకం, ఎనిమిదో తరగతి విద్యార్థి జి.అనిర్వాణ్ సాయి కాంస్య పతకం సాధించారన్నారు. ఈ సందర్భంగా విజేతలను అభినందించారు.



వృద్ధులకు చేయూత

రాజమహేంద్రవరం సాంస్కృతికం : వాకర్స్ యోగా లాఫింగ్ క్లబ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఎస్‌కేవీటీ కళాశాల ఆవరణలోని ఆనందాశ్రమంలో పలువురు పేదలకు సాయం అందించారు. క్లబ్ అధ్యక్షుడు పామర్తి గోపాలరావు పర్యవేక్షణలో 80 మంది వృద్ధులకు రూ.500 వంతున పంపిణీ చేశారు. ఏడిద శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు వృద్ధులకు వస్త్రదానం చేశారు.



తరగతుల్లో పాల్గొన్న విద్యార్థులు

బాల వికాసం

రాజమహేంద్రవరం సాంస్కృతికం: దసరా సెలవులను పురస్కరించుకుని గౌతమఘాట్‌లోని శ్రీవిశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠంలో బాలలకు రెండురోజులపాటు సాగే తాత్విక బాల వికాస్ శిక్షణ తరగతులు శనివారం ప్రారంభమయ్యాయి. పీఠాధిపతి ఉమర్ అలీషా దృశ్య మాధ్యమంలో అనుగ్రహ భాషణం చేశారు. పిల్లలు సేవాగుణాన్ని అలవరచుకోవాలన్నారు. గురువు, తల్లిదండ్రులు, దేశ సేవను పెంచుకోవడం ద్వారా మానవ జన్మ సార్థకమవుతుందన్నారు. పీఠం కార్యనిర్వాహక సభ్యులు దంతులూరి కృష్ణంరాజు తదితరులు శిక్షణ అందిస్తున్న సీతామహలక్ష్మి, అద్దంకి అవినాష్‌లను సత్కరించారు.

విద్యార్థుల సమస్యలపై వినతి

టి.నగర్: విద్యారంగంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏబీవీపీ నగర శాఖ ఆధ్వర్యంలో శనివారం గ్రామీణం ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరిని కలిసి వినతి పత్రం అందజేశారు. పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగుపర్చాలని, వసతి గృహాల్లో సమస్యలను గుర్తించాలన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



గోరంట్లకు వినతిపత్రం అందజేస్తున్న ఏబీవీపీ ప్రతినిధులు

జనరల్ టికెట్ల కోసం నరక యాతన

✦ రాజమహేంద్రవరం స్టేషన్‌లో ప్రయాణికుల అవస్థ

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

అసలే శనివారం.. ఇటు వాడపల్లి భక్తుల తాకిడి.. అటు దసరా పండగకు ఊర్లెళ్లే ప్రయాణికుల రద్దీ.. రైలు టికెట్ల జనరల్ టికెట్ బుకింగ్ కౌంటర్ల వద్ద వందలాది మంది బారులు.. తామెక్కాల్సిన రైలు వచ్చేస్తుందేమోనని అందరిలో ఒకటే ఆత్రుత.. ఆపై తోపులాటలు.. ఘర్షణలు.. ఇదీ రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్‌లో మధ్యాహ్నం 3.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరిస్థితి.

ప్రతి వారం ప్రయాణికులకు ఇక్కడ నరకయాతనే. పండగ సీజన్ కావడంతో ఈ వారం రద్దీ మరింత ఎక్కువగా ఉంటోంది. సాయంత్రం వేళ వచ్చే సర్కార్, రత్నాచల్, జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌లు ఎక్కే సాధారణ ప్రయాణికుల తాకిడి ఎక్కువగా ఉంటుందని తెలిసినా దానికి తగ్గట్టుగా జనరల్ టికెట్ కౌంటర్ల వద్ద ఏర్పాట్లు ఉండడం లేదు. కనీసం సమాచారం కూడా ఇచ్చేవారు లేకపోవడంతో టికెట్లు తీసుకునే విషయంలో ప్రయాణికులు గందరగోళానికి గురయ్యారు. ముందొచ్చే రైలు ఎక్కాల్సిన వారు వెనుక, వెనుక వచ్చే రైలు ఎక్కాల్సిన వారు ముందు వరుసలో ఉండి టికెట్లు తీసుకొనే విషయంలో వాగ్వాదాలు చోటు చేసుకున్నాయి.

ఇదీ పరిస్థితి

రైల్వేస్టేషన్‌కు సాయంత్రం 3.55 గంటలకు ఒకటో నంబరు ప్లాట్‌ఫామ్‌పైకి కాకినాడ పోర్టు-చెంగల్పట్టు సర్కార్ ఎక్స్‌ప్రెస్, 4.20 గంటలకు విజయవాడ వెళ్లే రత్నాచల్ ఎక్స్‌ప్రెస్, ఆ తర్వాత మూడో ప్లాట్‌ఫామ్‌పైకి విశాఖపట్నం వెళ్లే జన్మభూమి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ వచ్చాయి. టికెట్ కౌంటర్ల వద్ద క్యూ ఎక్కువగా ఉండటంతో కొందరు జనరల్ ప్రయాణికులు తామెక్కాల్సిన రైలు టికెట్లు తీసుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఇక్కడ మూడు ఏటీవీఎంలు ఉన్నప్పటికీ వాటివద్ద ఖాళీలేదు. దీంతో పలువురు ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేశారు. నాలుగో కౌంటర్ ఉన్నప్పటికీ ఆ సమయంలో మూసివేశారు. ఇలాంటి రద్దీ సమయంలో నాలుగో కౌంటర్ కూడా తెరిచి.. రెండు కౌంటర్లలో జన్మభూమి ఎక్కే ప్రయాణికులకు.. మరో రెండు కౌంటర్ల ద్వారా రత్నాచల్ ఎక్కే ప్రయాణికులకు విభజించి టికెట్లు ఇచ్చే ఏర్పాటు చేసి ఉంటే గందరగోళ పరిస్థితి ఉండేదికాదని పలువురు ప్రయాణికులు సూచిస్తున్నారు.



రద్దీ సమయంలోనూ తెరచుకోని నాలుగో కౌంటర్



జనరల్ టికెట్ బుకింగ్ కౌంటర్ల వద్ద ప్రయాణికుల రద్దీ

కౌంటర్లు పెంచాలి



ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే రోజుల్లో జనరల్ టికెట్ బుకింగ్ కౌంటర్లు పెంచాలి. లేకపోతే ప్రయాణికులు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. నేను జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌కే వెళ్లాలి. ఇక్కడ చూస్తే టికెట్ తీసుకునే పరిస్థితి కన్పించడం లేదు.

- రాజు, ప్రయాణికుడు

7 నుంచి తపాలా వారోత్సవాలు

దేవీచౌక్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం తపాలా డివిజన్‌లో ఈ నెల 7వ తేదీ నుంచి 11వ తేదీ వరకు జాతీయ తపాలా వారోత్సవాలు నిర్వహించనున్నట్లు పోస్టల్ సూపరింటెండెంట్ కె.శేషారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా 7వ తేదీన తపాలా సేవలపై అవగాహన కార్యక్రమాలు, 8న క్విజ్ పోటీలు, 9న మాతృమూర్తి పేరుతో మొక్కలు నాటే కార్యక్రమం, 10న కవలగొయ్యి, వెల్ల, పొట్టిలంక గ్రామాలు, ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ఆధార్ నమోదు, మార్పులు, చేర్పులకు ప్రత్యేక శిబిరాలు, 11న తపాలా సేవలపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

అద్భుత చిత్రకారుడు రాజాజీ

రాజమహేంద్రవరం సాంస్కృతికం: చిత్రకళకు పేరుగాంచిన నగరంలో మాదేటి రాజాజీ అద్భుత చిత్రకారుడిగా గుర్తింపు పొందారని కవి సన్నిధానం నరసింహశర్మ అన్నారు. భగీరథి ఆర్ట్ ఫౌండేషన్, రాజాజీ మెమోరియల్ ఆర్ట్ అకాడమీల ఆధ్వర్యంలో రాజాజీ జయంతి వేడుక శనివారం దామెర్ల ఆర్ట్ గ్యాలరీలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నరసింహశర్మ మాట్లాడారు. మాదేటి రాజాజీ స్మారక పురస్కారంతో శిల్ప చిత్రకారిణి దార్ల రాఘవ కుమారిని సత్కరించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ఎన్.వి.పి.ఎస్.ఎస్.లక్ష్మి, మాదేటి రవిప్రకాష్ నిర్వహణలో ఈ కార్యక్రమం జరిగింది.



అమ్మవారికి హారతి అందిస్తున్న అర్చకుడు



ఉత్సవమూర్తికి అన్నపూర్ణాదేవి అలంకరణ



మార్కండేయస్వామి ఆలయంలో గాయత్రీదేవి అలంకరణ

మాతా.. అన్నపూర్ణేశ్వరి



వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారికి పేలాలతో అలంకరణ

రాజమహేంద్రవరం సాంస్కృతికం: అభయ ప్రదాయిని అన్నపూర్ణాదేవి సకల జనుల ఆకలి తీర్చే తల్లిగా కొలువై పూజలు అందుకున్నారు. దేవీచౌక్ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం శ్రీబాలా త్రిపుర సుందరీదేవి ఉత్సవమూర్తిని అన్నపూర్ణాదేవిగా అలంకరించారు. ఆకాశం రంగు వస్త్రం, తులసి పత్రితో శివకల్యాణి పూజ నిర్వహించారు. వేదికపై కొలువుదీరిన అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించి హారతి సమర్పించారు.

✦ శ్రీఉమా మార్కండేయస్వామి ఆలయ ఆవరణలోని వేదికపై పార్వతీదేవి అమ్మవారి ఉత్సవమూర్తికి గాయత్రీదేవిగా అలంకరించి సహస్రనామ పారాయణం పఠించారు. వంకాయలవారి వీధిలోని అష్టలక్ష్మీ ఆలయంలో ధైర్యలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరించి కుంకుమ పూజలు చేశారు. గౌతమఘాట్‌లోని అక్షరకోటి గాయత్రీ పీఠంలో అమ్మవారికి పట్టువస్త్రాలు, వివిధ రకాల పూలతో అలంకరించి పూజలు జరిపించారు. జేఎన్ రోడ్డులోని శివకామేశ్వరీ పీఠం ప్రాంగణంలో దిద్దిన సర్వ మండపారాధన ఆకట్టుకుంది.

దేవీచౌక్‌లో నేడు

అలంకరణ: **శ్రీమహాలక్ష్మీదేవి**

సాంస్కృతిక కార్యక్రమం: రాత్రి 10 గంటలకు ఘంటసాల ఆర్కెస్ట్రా

స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపర్చాలి



సమీక్షలో కమిషనర్ కేతన్ గర్గ్

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: డ్వాక్రా మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపర్చేందుకు చర్యలు చేపట్టాల్సి ఉందని కమిషనర్ కేతన్ గర్గ్ తెలిపారు. ఈ మేరకు శనివారం నగరపాలక సంస్థలో మెప్మా విభాగం అధికారులతో సమీక్షించారు. ఆర్థిక స్వావలంబనలో భాగంగా మహిళలకు రుణాలు అందించే ప్రక్రియలో లక్ష్యాలను నెరవేర్చాల్సి ఉందన్నారు. అందుకోసం నివేదిక రూపొందించాలన్నారు. మెప్మా సిటీ మేనేజరు రామలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

పలువురికి పదోన్నతి

టి.నగర్, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థలో పలువురికి పదోన్నతులు కల్పిస్తూ కమిషనర్ కేతన్ గర్గ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. సచివాలయం విభాగాల సూపరింటెండెంటుగా ఉన్న మాలిక్‌కు మేనేజర్‌గా పదోన్నతి కల్పించారు. జూనియర్ అసిస్టెంట్లుగా ఉన్న కోరుకొండ మురళీకృష్ణ, శ్రావణిలకు సీనియర్ అసిస్టెంట్లుగా నియమించారు.

అమ్మాయిలు.. అథ్లెటిక్స్ రాణులు

న్యూస్‌టుడే, శ్యామలాసెంటర్

ఒకరి తండ్రి ఆటో డ్రైవర్.. మరొకరి తండ్రి మెకానిక్.. ఇంకొకరికి తల్లే ఆధారం.. ఒక అమ్మాయికైతే ఏకంగా కుటుంబ భారం మొత్తం తనే మోయాల్సిన పరిస్థితి. వీరందరూ లక్ష్య సాధనలో మాత్రం వెనకడుగు వేయలేదు. క్రీడల్లో జాతీయస్థాయిలో మెరవాలని శ్రమిస్తున్నారు. రాజమహేంద్రవరంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు హాజరైన వీరంతా 'న్యూస్‌టుడే'తో తమ పరిస్థితి ఇలా చెప్పుకొచ్చారు.



క్రీడల్లో పాల్గొన్న దృశ్యం

తల్లైనా పరుగు ఆపలేదు..



కుటుంబ పరిస్థితులు కారణంగా ఇంట్లో త్వరగా పెళ్లి చేశారు. భర్త తాపీ పని చేస్తుంటారు. మాకు రెండేళ్ల బాబు. క్రీడా కల సాకారానికి భర్త ప్రోత్సహించారు. నన్ను ఎస్సైగా చూడాలని ఆయన కోరిక. అందుకు తగ్గట్టుగా మైదానంలో శ్రమిస్తున్నా. ఇంట్లో బాధ్యతలు ఒకవైపు.. లక్ష్యం చేరుకోవాలనే దృఢసంకల్పం మరోవైపు వెరసి పరుగు సాధన చేస్తున్నా. గుంటూరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో రెండుసార్లు 100 మీటర్ల పరుగు, ట్రిపుల్ జంప్‌లో ప్రతిభచూపా. మహారాష్ట్ర జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నా. **– బి.హారిక**

పోలీసు కావాలని..



నాన్న లేరు.. అమ్మ రమణమ్మ కువైట్‌లో పనిచేస్తూ నన్ను చదివిస్తున్నారు. ప్రస్తుతం ఇంటర్ చదువుతున్నా. అండర్-18 విభాగంలో హైజంప్, లాంగ్‌జంప్ విభాగంలో పాల్గొంటున్నా. మహారాష్ట్ర, వరంగల్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నా. అమ్మకు నన్ను ఒక క్రీడాకారిణిగా చూడాలన్నది కల. పోలీసు కావాలన్నది నా లక్ష్యం. **– విజయభార్గవి**

స్పీడ్ రన్‌లో రాణించేలా..



నాన్న వీరభద్రరావు మెకానిక్. ఆయన ప్రోత్సహించటంతో పరుగులో సాధన ప్రారంభించా. స్పీడ్ రన్‌కు బాగా సరిపోతానని గుర్తించి 100, 400 మీటర్ల పరుగులో మరింతగా శిక్షణిచ్చారు. జిల్లాస్థాయిలో 100 మీటర్ల పరుగులో బంగారు పతకం సాధించటంతో గుజరాత్‌లో జరిగిన జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొన్నా. **– ఓసిరెడ్డి వెంకటరాధ**

నాన్న కల సాకారానికి..



నాన్న ఆటోడ్రైవర్. నన్ను ఒక ఛాంపియన్‌గా చూడాలన్నది ఆయన కల. ప్రస్తుతం అండర్-18 విభాగంలో 100, 200 మీటర్ల పరుగులో పాల్గొంటున్నా. వంద మీటర్ల విభాగంలో ప్రథమస్థానంలో నిలిచి జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించా. గతంలో రైల్వే క్రీడల్లోనూ విజయం సాధించా. ప్రస్తుతం ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుకుంటూ క్రీడలపై దృష్టి సారిస్తున్నాను. ప్రభుత్వ ఉద్యోగం సంపాదించి తల్లిదండ్రులను బాగా చూసుకోవాలి. **– బి.శైలజ**



రక్తదానం

రాజమహేంద్రవరం సాంస్కృతికం: లయన్స్ క్లబ్ రాజమహేంద్రవరం, వైఎస్సార్ జక్కంపూడి మెమోరియల్ బ్లడ్ సెంటర్ల సంయుక్త ఆధ్వర్యంలో తాడితోట సంహిత డిగ్రీ కళాశాల ఆవరణలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు ఎం.శ్రీరామగుప్తా నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో 73 మంది రక్తదానం చేశారు.

వి.ఎల్.పురం: వైకాపా యువజన విభాగం అధ్యక్షుడు జక్కంపూడి రాజా పుట్టినరోజు సందర్భంగా శనివారం సంహిత కన్వెన్షన్ హాలులో రక్తదాన శిబిరం నిర్వహించారు. కొమ్ముల సూర్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో జక్కంపూడి యూత్ సర్కిల్ సభ్యులు సుమారు 120 మంది రక్తదానం చేశారు. అనంతరం కేకు కోశారు.

వివాహిత అదృశ్యం

రాజమహేంద్రవరం నేరవార్తలు: శాటిలైట్ సిటీ ప్రాంతానికి చెందిన ఓ వివాహిత(31) ఈ నెల ఎనిమిదో తేదీ నుంచి కనిపించడం లేదని ఆమె తల్లి శనివారం బొమ్మూరు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కారు ఢీకొని గాయాలు

పోస్టల్‌కాలనీకు చెందిన టి.సురేంద్రనాథ్ ద్విచక్ర వాహనంపై శుక్రవారం రాత్రి క్వారీ మార్కెట్ నుంచి లాలాచెరువు రోడ్డులో వెళ్తుండగా కారు ఢీకొంది. ప్రమాదంలో అతడి తలకు గాయం కావడంతో నగరంలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆ మేరకు ఆసుపత్రి వర్గాలు మూడో పట్టణ పోలీసులకు సమాచారం ఇచ్చారు.

సారా కేసులో ఒకరి అరెస్టు

మెదరపేటకు చెందిన ఎం.సురేష్ స్థానికంగా సారా విక్రయిస్తుండగా ఒకటో పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. అతడి వద్ద 12 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

చేతివృత్తుల శిక్షణ కేంద్రం తనిఖీ

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: సీతంపేట మతాశ్రీ కళాశాల ప్రాంగణంలోని చేతివృత్తుల శిక్షణ కేంద్రాన్ని శనివారం జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గంటా సుధాకర్ తనిఖీ చేశారు. ఇక్కడ కేంద్ర ప్రభుత్వ పీఎం విశ్వకర్మ యోజన పథకం కింద ఎంపికైన వడ్రంగి చేతివృత్తిదారులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. శిక్షణార్థులతో మాట్లాడి తరగతుల నిర్వహణ తీరుపై అభిప్రాయాలు తెలుసుకున్నారు.



శిక్షణార్థులతో నైపుణ్యాభివృద్ధి అధికారి సుధాకర్ తదితరులు

మేమున్నాం.. మీకు తోడుగా

మీ ప్రాంతంలో ప్రజా సమస్యలు ఇబ్బంది పెడుతున్నాయా? ప్రభుత్వం నుంచి సక్రమంగా అందాల్సిన లబ్ధి మీకు చేరలేదా? ఇలా ఏ సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. చిత్రాలను, వివరాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

సమస్యలపై సంప్రదించాల్సిన నంబరు

83282 39927
80089 02897

హత్యకేసు గుట్టువిప్పిన విజిటింగ్ కార్డు

మద్యం మత్తులో స్నేహితుడిని చంపేశారు!

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: అల్లూరి సీతారామరాజు జిల్లా చింతలూరు గ్రామ సమీపంలోని టేకుతోటలో గత నెల 27న గుర్తుతెలియని మృతదేహం లభ్యమైంది. ఈ కేసును చింతపల్లి ఎస్సై అరుణ్‌కిరణ్ ఆధ్వర్యంలో పోలీసులు ఛేదించారు. దీనికి సంబంధించి సీఐ రమేష్ శనివారం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. రాజమహేంద్రవరానికి చెందిన దొడ్డి రాజా అర్జున్ (50) వడ్రంగి పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇతడు మద్యానికి బానిస కావడంతో భార్య వదిలేసింది. దీంతో సోదరి వద్ద ఉండేవాడు. ఇతడు స్నేహితులు వెంకటేష్, పుష్పరాజ్‌లతో కలసి రోజూ మద్యం తాగుతుండేవాడు. వీరంతా వడ్రంగి పని నిమిత్తం మన్యం ప్రాంతానికి వెళ్లాలని నిర్ణయించి రాజమహేంద్రవరానికి చెందిన ఇంటీరియర్ డెకరేషన్ షాపు యజమాని వద్ద విజిటింగ్ కార్డులు తీసుకున్నారు. గత నెల 27న చింతపల్లి మండలం లోతుగెడ్డ కూడలికి ముగ్గురూ చేరుకున్నారు. మద్యం మత్తులో వీరి మధ్య తగాదా నెలకొంది. ఈ నేపథ్యంలో రాజా అర్జున్‌ను హతమార్చాలని పుష్పరాజ్, వెంకటేష్‌లు భావించారు. మద్యం మత్తులోనున్న అతడి తలపై రాయితో కొట్టి చంపేసి ఏమీ తెలియనట్టు వెళ్లిపోయారు. దీనిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించిన పోలీసులకు సంఘటనాస్థలం వద్ద విజిటింగ్ కార్డు లభించింది. దీని ఆధారంగా నిందితులను పట్టుకుని రిమాండ్‌కు తరలిస్తున్నామని సీఐ తెలిపారు.

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం • అనపర్తి

కృష్ణమోహన్‌కు మహాత్మాగాంధీ అవార్డు

కోరుకొండ (రాజానగరం): కోరుకొండ మండలం నరసాపురానికి చెందిన కాట్నాని కృష్ణ మోహన్ సామాజిక సేవారంగంలో చేసిన సేవలకు గాను.. మనం ఫౌండేషన్ నిర్వాహకులు మహాత్మాగాంధీ శాంతి సేవారత్న పురస్కారంతో సత్కరించారు. హైదరాబాద్‌లో శనివారం కేంద్ర మాజీ మంత్రి ఎస్.వేణుగోపాలాచారి ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమం జరిగింది.

సినిమాలు

దానవాయిపేట: శ్యామల, రాజా, వీఎస్ మహల్, అశోక్, కుమారి, సూర్యప్యాలెస్, అప్సర: **దేవర**, అనుశ్రీ: **స్వాగ్**, సూర్యమినీ: **దక్షిణ**, శివజ్యోతి: **రామ్‌నగర్ బన్నీ**, స్వామి: **జోకర్**, రంభ: **కలి**, ఊర్వశి: **సత్యం సుందరం**, మేనక: **మత్తు వదలరా-2**, **మిస్టర్ సెలబ్రిటీ(రెండు ఆటలు)**

దృశ్య మాధ్యమంలో రైతుల వీక్షణ

కలవచర్ల (రాజానగరం), న్యూస్‌టుడే: దేశంలోని రైతుల ఆర్థిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం 2019 లో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం కిసాన్) పథకాన్ని ప్రారంభించిందని జిల్లా వ్యవసాయ అధికారి మాధవరావు అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ రూ.20 వేల కోట్ల మొత్తాన్ని పీఎం కిసాన్ 18వ వాయిదా రూపంలో శనివారం విడుదల చేయగా.. కలవచర్లలోని కేవీకేలో ఏర్పాటు చేసిన వెబ్‌కాస్ట్ ద్వారా సుమారు 80 మంది రైతులు వీక్షించారు. కేవీకే హెడ్ వి.ఎస్.జి.ఆర్.నాయుడు, ఏఓ ఇమ్మామీఖాసిం, డా.బి.నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు అండగా జనసైనికులు

కడియం, న్యూస్‌టుడే: కడియంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో నిరాశ్రయులైన భాస్కరరావు, రమణ కుటుంబాలకు కడియం జనసైనికులు అండగా నిలిచారు. ఆ మేరకు బాధిత కుటుంబాలను శనివారం ఉదయం పరామర్శించారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా కల్పించారు. అనంతరం బాధితులకు అవసరమైన నిత్యావసర సామగ్రి, సరకులను అందించి దాతృత్వాన్ని చాటారు. కార్యక్రమంలో ఉండముట్ల ప్రభాకర్, నరమాసిటి సాయిరామ్, దంగేటి ప్రసాద్, దామిశెట్టి నాగరాజు, వల్ల పెద్దకాపు తదితరులు పాల్గొన్నారు.


బాధితులకు నిత్యావసర సామగ్రి అందిస్తున్న జనసైనికులు

ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్లను కలిసిన మార్గాని

కడియం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఇటీవల పలువురికి నామినేటెడ్ పదవులను కట్టబెట్టిన విషయం తెలిసిందే. ఏపీఎస్‌ఆర్టీసీ ఛైర్మన్‌గా కొనకళ్ల నారాయణరావును నియమిస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన బాధ్యతలు స్వీకరించడంతో తెదేపా రాష్ట్ర తెలుగురైతు ఉపాధ్యక్షుడు మార్గాని సత్యనారాయణ, ఆయన సోదరుడు వీరబాబు శనివారం కలిసి మొక్కలను అందించి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అధిష్ఠానం పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని తప్పక గుర్తిస్తుందని వారు వివరించారు.


కొనకళ్ల నారాయణరావును సత్కరిస్తున్న మార్గాని సత్యనారాయణ, వీరబాబు

పంచాయతీలకు మంచి రోజులు

ఆర్థిక సంఘం నిధులతో అభివృద్ధికి శ్రీకారం

బొమ్మూరు, న్యూస్‌టుడే: పల్లెలు దేశాభివృద్ధికి పట్టుగొమ్మలు అన్నారు జాతిపిత మహాత్మాగాంధీ. అయితే, గత వైకాపా పాలనలో ఆ విషయాన్ని పూర్తిగా మరిచింది. పంచాయతీలకు నిధులు ఇవ్వడం అటుంచితే, ఉన్న నిధులనే దారి మళ్లించి ఖజానా ఖాళీ చేసింది. కేంద్రం నుంచి వచ్చే ఆర్థిక సంఘం నిధులను సైతం చేజిక్కించుకుని.. వేతనం కాని తాల్లో జమ చేసినట్లు మాపించి వారికి అవసరమైన పథకాలకు ఉపయోగించుకుంది. ఫలితం.. గ్రామపాలన కుంటుపడి అధ్వాన పరిస్థితులు నెలకొన్నాయి. వివరాలు వీధిదీపాలు, తాగునీటి మోటార్ల మరమ్మతులు వంటి చిన్నపాటి పనులకు సైతం సర్పంచులు, కార్యదర్శులు ఇబ్బంది పడేవారు. ఓ దశలో ప్రజలకు ఏం చెప్పాలో తెలియక సతమతమైన దుస్థితి. గ్రామాల్లో ఎక్కడ చూసినా కాలువల్లో పూడికలు తీయక, వీధుల్లో చెత్త, కనీసం బ్లీచింగ్ జల్లించడం లేక ఇబ్బందులు పడ్డారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ సమస్యపై ప్రత్యేకంగా దృష్టి పెట్టింది.

రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలో నిధుల వివరాలు..

మండలం	నిధులు (రూ.లలో)
అనపర్తి	1,34,98,085
బిక్కవోలు	1,35,20,773
గోకవరం	1,40,07,256
కడియం	1,44,79,658
కోరుకొండ	1,28,00,229
రాజానగరం	1,42,40,076
రంగంపేట	1,13,56,630
సీతానగరం	1,40,35,239
మొత్తం	10,79,37,946

పూర్వవైభవానికి కృషి

కూటమి ప్రభుత్వం పల్లెల్లో పూర్తి స్థాయి వసతులు కల్పనపై దృష్టి పెట్టింది. ఆ కోవలోనే గ్రామసభలు నిర్వహించి ప్రజాభిలాష సిద్ధం చేసింది. కేంద్రంతో చర్చలు జరిపి ఆర్థిక సంఘం నిధులు రాబట్టడం ద్వారా గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తోంది. అలా రాష్ట్రవ్యాప్తంగా కసరత్తు జరగ్గా.. రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలోని 8 మండలాలకు రూ.10 కోట్లతో అభివృద్ధి పనులు జరుగనున్నాయి. టైడ్ (గ్రాంట్, జీనట్ గ్రాంట్‌)తో పారిశుద్ధ్య నిర్వహణ, రక్షిత నీటి సరఫరా పనులకు వినియోగించనున్నారు. మిగిలినవి వీధి దీపాలు, సిబ్బంది వేతనాలు, ఇతర కార్యకలాపాలకు ఉపయోగించనున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఒక్క రాజమహేంద్రవరం గ్రామీణ మండలంలో మాత్రం 2014 నుంచి స్థానిక ఎన్నికలు జరగకపోవడం వల్ల 14, 15 ఆర్థిక సంఘం నిధులు మంజూరు కాలేదు. మిగిలిన చోట్ల మాత్రం కూటమి ప్రభుత్వ అడుగులు ఉపయుక్తమవుతున్నాయని ఎంపీడీఓ శ్రీనివాసరావు 'న్యూస్‌టుడే'కు తెలిపారు.


రాజవోలులో సచివాలయం

డీఆర్వోను కలిసిన ఉద్యోగుల సంఘ సభ్యులు

కడియం, న్యూస్‌టుడే: ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా రాజమహేంద్రవరం రెవెన్యూ డివిజనల్ అధికారిగా కృష్ణనాయక్ పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఆ సందర్భంగా డివిజన్ రెవెన్యూ సంఘం అధ్యక్షుడు ఎ.శ్రీనివాసరావు, కార్యదర్శి చోడి ఆదినారాయణ, జిల్లా సంయుక్త కార్యదర్శి పి.శంకరరావుతో పాటు కోరుకొండ మండల రెవెన్యూ సిబ్బంది ఆయన్ను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

రాజానగరం: రాజమహేంద్రవరం ఆర్డీఓగా బాధ్యతలు స్వీకరించిన కృష్ణనాయక్ శనివారం రాజానగరం తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. రెవెన్యూ పరంగా పలు విషయాలను తహసిల్దార్ లక్ష్మీలావణ్యను అడిగి తెలుసుకున్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని సిబ్బందికి సూచించారు.

కాలానుగుణ వ్యాధులకు వైద్యశిబిరాలు

కడియం, న్యూస్‌టుడే: కాలానుగుణ వ్యాధులపై అందరూ అప్రమత్తంగా ఉండాలని వైద్యులు డాక్టర్.జెస్సీ సుప్రియ, డాక్టర్ స్వరూప సూచించారు. ఆ మేరకు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలనుసారం వైద్యశిబిరాలను నిర్వహించారు. మురమండ, కడియపులంక గ్రామాల్లో శనివారం ఉదయం పలు రకాల వైద్య పరీక్షలను నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బందితో పాటు ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

జక్కంపూడి పుట్టినరోజు వేడుకలు

సీతానగరం: రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పుట్టినరోజు వేడుకలు మండలంలోని పలు గ్రామాల్లో ఆ పార్టీ శ్రేణులు శనివారం నిర్వహించారు. సీతానగరంలో వైకాపా కన్వీనర్ గంటా శ్రీనివాసరావు ప్రాంగణంలో ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న పాల్గొని కేక్ కోశారు. మాజీ ఎంపీపీ పెందుర్తి దేవదాసు, సర్పంచు ముత్యాలు పాల్గొన్నారు.


కడియంలో జరిగిన సీమంతాల వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి

మహిళా శిశు సంక్షేమానికి అధిక ప్రాధాన్యం: గోరంట్ల

కడియం, న్యూస్‌టుడే: బాలల విద్యావికాసం, మహిళా శిశు సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.కోట్లు ఖర్చు చేస్తూ ప్రాధాన్యమిస్తున్నాయని గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి తెలిపారు. ఆ మేరకు కడియం గిరజాల కల్యాణ మండపంలో రాజానగరం ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహించిన బేటీ బచావో-బేటీ పఢావో, పౌష్టికాహార మాసోత్సవ కార్యక్రమానికి ఎంపీపీ వెలుగుబంటి సత్యప్రసాద్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాలపై తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించి విద్యార్థుల సంఖ్య పెంచాలన్నారు. ఐసీడీఎస్ పీడీ ఎ.విజయకుమారి, ఎంపీడీవో రత్నకుమారి, సర్పంచి మోసిగంటి సత్యవతి పాల్గొన్నారు.

టి.నగర్: విద్యారంగంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏబీవీపీ నగర శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరిని కలిసి వినతిపత్రం అందజేశారు.


ఆర్వో ప్లాంటును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల

గ్రామాల్లో వసతుల కల్పనకు కృషి: నెహ్రూ

గోకవరం, న్యూస్‌టుడే: గ్రామాల్లో మౌలిక వసతులను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. తిరుమలాయపాలెంలో శనివారం ఆయన పర్యటించి సర్పంచి పురంశెట్టి శివాజీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రూ.40 లక్షలతో నిర్మిస్తున్న నాలుగు సీసీరోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. రూ.3.80 లక్షలతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంటును ఆయన ప్రారంభించారు. అనంతరం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. అడపా భరత్‌బాబు, జనపరెడ్డి బాబు, చెన్నంశెట్టి చక్రరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల్లో ఉన్న మెట్టను మరింత కష్టపెట్టారు: నల్లమిల్లి


కొనుగోలు చేసిన నీటిని తాగాల్సి వస్తోందని సీసాను చూపుతున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

రంగంపేట, న్యూస్‌టుడే: సమస్యల్లో కూరుకుపోయిన మెట్ట మండలమైన రంగంపేటను వైకాపా ప్రభుత్వ హయాంలో మరింత కష్టపెట్టారని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అసహనం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో రోడ్లు, తాగునీటి సమస్యలను పరిష్కరిస్తున్నట్లు ఆయన వివరించారు. శనివారం రంగంపేట మండల పరిషత్తు కార్యాలయంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. వైకాపా ప్రభుత్వ తీరుతో ఏడీబీ రోడ్డు, రంగంపేట-సింగంపల్లి, రంగంపేట-జి.దొంతమూరు రోడ్డు పనులు పనులు నిలిచిపోగా.. తమ ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. చాగల్నాడు, పుష్కర, వెంకటనగరం పథకాలు సమర్థవంతంగా పని చేసేలా చర్యలు చేపట్టామని అన్నారు. వైఎస్‌ఆర్ జలసిరి పేరుతో వైకాపా నాయకులు చేసిన అవినీతికి ఐదుగురు అధికారులు సస్పెండ్ కానున్నారని చెప్పారు. వేపకాయల రాంబాబు, లంక చంద్రన్న, రాయుడు రాంబాబు, పాల్గొన్నారు.

అనపర్తి గ్రామీణం: నెస్కో స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా శ్రీనివాసరెడ్డి చేస్తున్న సేవలు అభినందనీయమని నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, పుదుచ్చేరి మాజీ మంత్రి మల్లాది కృష్ణారావు అన్నారు. మహిళా సాధికారత సాధన కోసం నెస్కో ఆధ్వర్యంలో అనపర్తి మండలం పెడపర్తిలో ఏర్పాటు చేసిన 3కే రన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు.

ఆర్చరీ పోటీల్లో ప్రతిభ


పతకాలు సాధించిన విద్యార్థులు

దానవాయిపేట(రాజమహేంద్రవరం): విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో ప్రతిభ చూపాలని లారెల్ హై గ్లోబల్ స్కూల్ డైరెక్టర్ సుంకర రవికుమార్ పేర్కొన్నారు. ఇటీవల తమిళనాడు రాష్ట్రంలో జరిగిన సీబీఎస్ఈ జోనల్ ఆర్చరీ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు పతకాలు సాధించారన్నారు. తొమ్మిదో తరగతి విద్యార్థి కుడప వెంకట ప్రద్యుమ్న 50 మీటర్ల విభాగంలో స్వర్ణ పతకం, ఎనిమిదో తరగతి విద్యార్థి జి.అనిర్వాణ్ సాయి కాంస్య పతకం సాధించారన్నారు. ఈ సందర్భంగా విజేతలను అభినందించారు.

ఇథనాల్ పరిశ్రమ వద్ద ఆందోళనలు

గోకవరం: ఇథనాల్ పరిశ్రమ నుంచి వచ్చే దుర్వాసనను భరించలేకపోతున్నామంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం రాత్రి గుమ్మళ్లదొడ్డిలోని అస్సాగో ఇథనాల్ పరిశ్రమ గేటు బయట వారంతా ఆందోళనకు దిగారు. రెండు రోజులుగా పరిశ్రమ నుంచి విపరీతమైన దుర్వాసన వస్తోందని వాపోయారు. ఎస్సై పవన్‌కుమార్ సిబ్బందితో అక్కడకు చేరుకుని వారితో మాట్లాడారు.

7 నుంచి తపాలా వారోత్సవాలు

దేవీచౌక్: రాజమహేంద్రవరం తపాలా డివిజన్‌లో ఈ నెల 7వ తేదీ నుంచి 11వ తేదీ వరకు జాతీయ తపాలా వారోత్సవాలు నిర్వహించనున్నట్లు పోస్టల్ సూపరింటెండెంట్ కె.శేషారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా 7వ తేదీన తపాలా సేవలపై అవగాహన కార్యక్రమాలు, 8న క్విజ్ పోటీలు, 9న మాతృమూర్తి పేరుతో మొక్కలు నాటే కార్యక్రమం, 10న కవలగొయ్యి, వెల్ల, పొట్టిలంక గ్రామాలు, ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ఆధార్ నమోదు, మార్పులు, చేర్పులకు ప్రత్యేక శిబిరాలు, 11న తపాలా సేవలపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

వివాహిత అదృశ్యం

రాజమహేంద్రవరం నేరవార్తలు: శాటిలైట్ సిటీ ప్రాంతానికి చెందిన ఓ వివాహిత(31) ఈ నెల ఎనిమిదో తేదీ నుంచి కనిపించడం లేదని ఆమె తల్లి శనివారం బొమ్మూరు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నవ దుర్గా నమోస్తుతే

బొమ్మూరు, బిక్కవోలు, రంగంపేట, హుకుంపేట, కడియం, గోకవరం, న్యూస్‌టుడే: దేవీ నవరాత్రులు వైభవంగా జరుగుతున్నాయి. శనివారం అమ్మవారు విభిన్న అలంకారాల్లో దర్శనమిచ్చారు. బొమ్మూరు కవలగొయ్యి రోడ్డు జాతీయ రహదారి పక్కన ఉన్న కనకదుర్గ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మహిళా భక్తులు చీరలు, గాజులు సమర్పించారు. నేతాజీనగర్‌లో గాయత్రి రూపంలో దర్శనమిచ్చారు. తొస్సిపూడి నీలాటి రేవులోని దుర్గమ్మకు కాకినాడకు చెందిన ఆకెళ్ల శ్రీరామ మణికుమార్, సుజాత దంపతులు వెండి కిరీటం, బొట్టు, కళ్లు అందించారు. వడిశలేరులోని శ్రీవిజయదుర్గాదేవి ఆలయంలో తమిళనాడు నిపుణులు విశేష పుష్పాలంకరణ చేశారు. బాలాజీపేటలో పట్టు వస్త్రాలతో అలంకరించారు. కడియపు లంకలోని శ్రీహరిహర మహాక్షేత్రంలో కొలువైన అపర్ణా సమేత అనంతేశ్వరస్వామి ఆలయంలో శనివారం ఉదయం గాయత్రీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.


విశేష అలంకరణలో పిడింగొయ్యి కనకదుర్గ


తొస్సిపూడిలో వెండి కిరీటంతో..


నేతాజీనగర్‌లో గాయత్రిదేవి


వడిశలేరులో పూలతో అన్నపూర్ణాదేవిగా..


గోకవరం దేవీచౌక్‌లో..


శ్రీహరిహర మహాక్షేత్రంలో..

బంగారు ఆభరణాల చోరీ

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: బంగారు ఆభరణాల చోరీ ఘటనపై ధవళేశ్వరం పోలీసులు కేసునమోదు చేశారు. ఎస్సై క్రాంతి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక కృష్ణుడి గుడి వద్ద కిరాణా దుకాణం నడుపుతున్న యజమాని గ్రంధి తాతారావు శుక్రవారం రాత్రి 9 గంటలకు దుకాణం మూసివేసి పైన అంతస్తులో ఉన్న ఇంట్లో నిద్రిస్తుండగా.. అర్ధరాత్రి 12 గంటకు గుర్తుతెలియన వ్యక్తి తాతారావును తన్నుకుంటూ వెళ్లాడు. ఉలిక్కిపడి నిద్రలేచి చూసేసరికి బ్యాగుపట్టుకొని పారిపోతూ కనిపించాడు. బీరువా తెరచి ఉండటాన్ని గమనించి చూడగా.. 8 కాసుల బంగారు వస్తువులు ఉంచిన బ్యాగు, చరవాణి కనబడలేదు. చోరీ జరిగిందని గ్రహించి శనివారం ఉదయం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

జువాలజీలో ప్రసాద్‌కు పీహెచ్‌డీ

నన్నయ విశ్వవిద్యాలయం, (రాజానగరం): నన్నయ విశ్వవిద్యాలయంలోని సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల జువాలజీ విభాగంలో పి.ఆర్.జి.ఎన్.ప్రసాద్‌కు వీసీ ఆచార్య వై.శ్రీనివాసరావు పీహెచ్‌డీ పట్టాను అందజేశారు. అసిటోసా సాగిట్టాటా (పాలిగోనేసి కుటుంబం) నుంచి ఉద్భవించిన కార్బన్ చుక్కల ఇన్ విట్రో యాంటీ ఆక్సీడెంట్, యాంటీ డయాబెటిక్ ప్రాపర్టీస్ అధ్యయనం అనే అంశంపై పరిశోధన చేశారని వీసీ తెలిపారు. సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపల్ డా.పి.విజయనిర్మల పర్యవేక్షణలో పరిశోధన పూర్తిచేశారన్నారు. ఈ పరిశోధనలో మొక్కల నుంచి తయారు చేసిన కార్బన్ అణువులు, మధుమేహ వ్యాధి నిర్మూలనకు ఎలా పనిచేస్తాయనే అంశాలపై అధ్యయనం చేశారన్నారు. ఈ సందర్భంగా ప్రసాద్‌ను పలువురు అభినందించారు.

ఎన్‌సీసీతో దేశభక్తి, సమైక్యతాభావం

రాజానగరం: ఎన్‌సీసీతో విద్యార్థి దశలోనే పిల్లలకు దేశభక్తి, సమైక్యతాభావం పెంపొందుతుందని ఎన్‌సీసీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ - డైరెక్టరేట్, ఎయిర్ కమోడర్ వి.ఎమ్.రెడ్డి అన్నారు. గైట్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక జాతీయ సమైక్యతా శిబిరాన్ని వి.ఎమ్.రెడ్డి శనివారం సందర్శించారు. క్యాడెట్లకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ గ్రూప్ కాకినాడ కమాండర్ కల్నల్ రుతిన్ మోహన్ అగర్వాల్, మేజర్ డిప్యూటీ క్యాంప్ కమాండర్ అసిఫ్ సాహెబ్, జీజీయూ ఏఎన్‌ఓ ఎ.తేజేశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

సీతానగరం, రాజానగరం, ధవళేశ్వరం, బిక్కవోలు, న్యూస్‌టుడే: సీతానగరం ఎంపీడీవోగా ఎం.భారతి శనివారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని పి.గన్నవరం నుంచి ఆమె బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు సీతానగరం ఎంపీడీవోగా పనిచేసిన కె.రమేష్ కడియం బదిలీ అయ్యారు. కాగా ఇదే కార్యాలయంలో సూపరింటెండెంట్ గోపాల్ రాయవరం, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ దేవీపట్నం, జూనియర్ అసిస్టెంట్ భరణికుమార్‌కు కోరుకొండ బదిలీ అయింది. సీతానగరం కార్యాలయానికి సీనియర్ అసిస్టెంట్‌గా గోకవరం నుంచి శివగోపాల్, జూనియర్ అసిస్టెంట్‌గా రాజపూడి ఉన్నత పాఠశాల నుంచి సుమతి బదిలీపై వచ్చారు.

● ధవళేశ్వరం గ్రామకార్యదర్శిగా జి.వెంకటరావు శనివారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. హుకుంపేట కార్యదర్శిగా పనిచేస్తూ ఇక్కడికి వచ్చారు.

● రాజానగరం ఎంపీడీఓగా ఝాన్సీ శనివారం బాధ్యతలు స్వీకరించారు. బిక్కవోలు మండలం నుంచి బదిలీపై రాజానగరం వచ్చారు.

ఉన్న భూమి మాయం.. లేని ఖాతాల్లో ప్రత్యక్షం

రామచంద్రపురం రైతులు ఆవేదన

సీతానగరం, న్యూస్‌టుడే: గత వైకాపా పాలనలో డ్రోన్‌లతో చేసిన భూముల రీసర్వే పలు చిక్కులను తీసుకొస్తోందని భూ యజమానులు వాపోతున్నారు. దీనివల్ల సరిహద్దు తగాదాలతో పాటు సర్వే నంబర్లు, ఖాతాలు మారిపోయి.. కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లు చేయడం వల్ల సొంత భూములపైనే యజమానులకు భద్రత లేకుండా పోయిందంటున్నారు. సీతానగరం మండలంలోని పురుషోత్తపట్నం రెవెన్యూ పరిధిలో 2.400 ఎకరాల విస్తీర్ణం కలిగిన భూములపై 30 శాతానికి పైగా ఖాతానంబర్లలో వ్యత్యాసం రావడం వల్ల గందరగోళంగా మారిందంటున్నారు. శనివారం రామచంద్రపురంలో పలువురు రైతులు తమ భూములకు సంబంధించిన పత్రాల్లో ఇచ్చిన ఖాతా నంబర్లలో ఉన్న అసలు భూమి కనిపించకుండా పోవడం, లేనివారికి అదనంగా ఎంతోకొంత భూమిని కలిపి ఎల్‌పీలు ఇవ్వడాన్ని ఆధారాలతో సహా 'న్యూస్‌టుడే'కు అందించారు. భారీగా అవకతవకలు చోటు చేసుకున్నాయని రైతు కలగర బాలకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. తనకు 36 సెంట్లు భూమి ఉంటే ఎల్‌పీ నంబరు 1024 ఇచ్చి 19 సెంట్లు చూపించారన్నారు. వాస్తవంగా పొజిషన్‌లో 36 సెంట్లు ఉందని.. అమ్ముకోవాలంటే ఖాతా నంబరులో ఉన్న భూమి వల్ల ఇబ్బందులు తప్పడం లేదన్నారు. పైగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎల్‌పీ నంబర్లతో రిజిస్ట్రేషన్లు జరగడం వల్ల పలు సమస్యలు ఏర్పడుతున్నట్లు చెప్పారు. ఇదే విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. తనకున్న భూమిలో మొత్తంగా 19 సెంట్లు కనిపించకుండా చేశారని.. అధికారులను అడుగుతుంటే చూద్దామంటూ గడుపుతున్నారే తప్ప పట్టించుకోవడం లేదని మరోరైతు దుద్దుపూడి వెంకటేశ్వరరావు వాపోయారు. ఆ గ్రామంలో భూములపై ఏ రైతును కదిపినా ఎల్‌పీ నంబర్లతో ఇచ్చిన భూముల విస్తీర్ణం అంతా తారుమారైందని ఆవేదన వినిపిస్తున్నారు. వ్యత్యాసాలను ఇప్పటికే సరిచేశామని.. రైతులు సమస్యలను వివరిస్తే పరిష్కరిస్తామన్నారు.


భూముల తప్పుల తడకపై సమావేశమైన రైతులు

మహిళల చట్టాలపై అవగాహన అవసరం

బిక్కవోలు, న్యూస్‌టుడే: మహిళలంతా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, తద్వారా హింసను దీటుగా ఎదుర్కోవచ్చని అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయసేవా సంస్థ ఛైర్మన్ మజ్జి వంశీకృష్ణ అన్నారు. శనివారం ఇల్లపల్లిలో విధాన్ సే సమాధాన్ పేరిట జాతీయ మహిళా కమిషన్ ఆధ్వర్యంలో మహిళా విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళల్లో చైతన్యం, సాధికారత కల్పించటం కోసం ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. న్యాయవాదులు పేరూరి వీరబాబు, టీవీవీ రమణమూర్తి, బిక్కవోలు ఎస్సై రవిచంద్రకుమార్ పాల్గొన్నారు. హాజరైన మహిళలందరికీ నిర్వాహకులు ఉచిత భోజన సదుపాయం కల్పించారు.


మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి వంశీకృష్ణ

కొవ్వూరు

● కొవ్వూరు ● నిడదవోలు ● గోపాలపురం



ఖండవల్లిలో సూచనలు ఇస్తున్న తహసీల్దార్ అచ్యుతకుమారి

పుష్కర ఘాట్ల పరిశీలన

పెరవలి: మండలంలోని వశిష్ఠ గోదావరి పరివాహక ప్రాంతం మల్లేశ్వరం, ఖండవల్లి, ముక్కామల, కాకరపర్రు, తీపర్రు, ఉసులుమర్రు, కానూరు అగ్రహారంలోని పుష్కర ఘాట్లను తహసీల్దార్ అచ్చుతకుమారి శనివారం పరిశీలించారు. రానున్న పుష్కరాలకు సంబంధించి అవసరమైన సౌకర్యాలు గుర్తించాలని ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేయడంతో వీటిని పరిశీలించారు. తాము గుర్తించిన అంశాలను ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు తహసీల్దారు తెలిపారు.

మార్గదర్శకాలను తప్పక పాటించాలి



వాడపల్లి ర్యాంపును పరిశీలిస్తున్న ఆర్డీవో రాణి సుస్మిత

చాగల్లు: ఇసుకకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత పేర్కొన్నారు. మండలంలోని వాడపల్లి ర్యాంపును సందర్శించి ఉచిత ఇసుకకు నమోదు, రవాణా తదితర అంశాలను ఆమె శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాడపల్లి పాయింట్ వద్ద 731 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని, ఇసుక కోసం 43 ఆర్డర్లు స్లాట్ కేటాయించామన్నారు. నమోదు విధానం, దస్త్రాల నిర్వహణపై సూచనలు చేశారు. పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమస్య: గోదావరి నదిలోకి వెళ్లే రెండు రహదారుల్లో విద్యుత్తు స్తంభాలకు అక్కడక్కడా దీపాలు లేవు. కొన్నిచోట్ల ఉన్నా వెలగడం లేదు. తెల్లవారుజామున, సాయంత్రం వేళల్లో చీకటిమయంగా ఉంటోంది. రాకపోకలు సాగించే వారు ఇబ్బందులు పడుతున్నారు.

– స్థానికుడు, వేగేశ్వరపురం

సమాధానం: స్తంభాలకు దీపాలను అమర్చేందుకు చర్యలు తీసుకుంటాం.

– శ్రీనివాసు, పంచాయతీ కార్యదర్శి

- న్యూస్‌టుడే, తాళ్లపూడి

సమస్య: భూగర్భ డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేక వర్షం కురిసినప్పుడు మురుగు రోడ్డుపైకి చేరుతోంది. కొవ్వూరు అంబేడ్కర్ విగ్రహం పరిసర ప్రాంతాలు, కొత్తపేటలో ఈ ఇబ్బంది ఎక్కువగా ఉంది.

– సతీష్, తోగుమ్మి

సమాధానం: క్షేత్ర స్థాయిలో పరిశీలించి మురుగు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.

– యు.నాగేశ్వరరావు, కార్యదర్శి

- న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కొవ్వూరు: 80085 74497
నిడదవోలు: 80085 74501, గోపాలపురం: 91212 29084

గడప దాటని అభివృద్ధి పనులు

న్యూస్‌టుడే, కొవ్వూరు టౌన్

★ కొవ్వూరు 22వ వార్డు అనంగపాల్ వీధిలో సీసీ రోడ్డు అభివృద్ధికి సాధారణ, గడప గడపకు నిధులతో ప్రతిపాదనలు చేశారు. సాధారణ నిధులతో సగం రోడ్డు పూర్తయింది. మిగిలిన సగం నిలిచిపోయింది. దీంతో ఇక్కడ ప్రయాణం ఇబ్బందికరంగా మారింది. ఒకవైపు గుంతలు, మరోవైపు డ్రెయిన్‌తో సమస్య ఎదురవుతోంది. పల్లంగా ఉన్న దారిలో నీరు నిలిచిపోతోంది.

★ అపోలో ఫార్మసీ పక్క సందులో డ్రెయిన్, రోడ్డు నిర్మాణం చేపట్టాల్సి ఉంది. ఎత్తు గోడతో డ్రెయిను నిర్మాణం చేపట్టారు. దీంతో దారి బాగా పల్లంగా తయారైంది. రోడ్డు నిర్మాణం చేయలేదు. 5 అడుగుల వెడల్పు కూడా లేని రోడ్డులో కదిలేందుకు



అనంగపాల్ వీధిలో సగమే పూర్తయిన సీసీ రోడ్డు

వీలు లేదు. చిన్న వర్షం వచ్చినా ఇక్కడ నీరు నిలిచిపోయి చెరువులా మారుతోంది.

..గడప గడపకు మన ప్రభుత్వం అంటూ వైకాపా అన్ని వీధుల్లోనూ హడావుడి చేసింది. ఇది ప్రచార ఆర్భాటంగానే

పట్టణం	: కొవ్వూరు
సచివాలయాలు	: 10
చేయాల్సిన పనులు	: 82
మంజూరైన నిధులు	: రూ.3.60 కోట్లు
పూర్తి చేసినవి	: 21 (రూ. 66.87 లక్షలు)
చేయాల్సినవి	: 61 (రూ.2.64 కోట్లు)

మిగిలింది. పాలకులు, నాయకులు ప్రజా సమస్యల పరిష్కారాన్ని మాత్రం గాలికొదిలేశారు. పురాల్లో మౌలిక వసతుల అభివృద్ధి పేరిట మొదలు పెట్టిన పనులు సగం కూడా పూర్తి కాని దైన్య స్థితి. ప్రతి సచివాలయ పరిధిలోని ఆయా వార్డుల్లో పనులు గుర్తించినా ఫలితం మాత్రం దక్కలేదు. ప్రత్యేక నిధులు వచ్చాయని, పనులు చేపడితే మంజూరు చేస్తామని ఎంత చెప్పినా ఫలితం లేకపోయింది. దీంతో ఆయా వార్డుల్లో పనులు కాక సమస్యలు తిష్ఠ వేశాయి. సీసీ రహదారులు, డ్రెయిన్లు, పైపులైన్ల నిర్మాణాలు పూర్తవుతాయని భావించిన కొవ్వూరు ప్రజానీకాన్ని నిరాశే వెంటాడుతోంది.

రూ.4 కోట్లొస్తాయన్నారు కానీ..

సచివాలయానికి రూ.40 లక్షలు చొప్పున కొవ్వూరు పట్టణానికి రూ.4 కోట్లు మంజూరయ్యాయని చెప్పారు. ఆ మేరకు పనులు ప్రతిపాదనలు చేశారు. కొందరు గుత్తేదారులు పనులు చేశారు. అయితే వారికీ బిల్లులు అందలేదు. ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్న నగదు కేవలం రూ.36 లక్షలే. అవి కూడా సీఎఫ్‌ఎంఎస్‌లో పెండింగులో ఉన్నాయని తెలుస్తోంది.

విస్మరించడమే మంచిదైంది..

నాలుగో సచివాలయ పరిధిలో 8, 9, 10 వార్డులున్నాయి. గడప గడపకు మన ప్రభుత్వమంటూ పర్యటనలు చేశారు. ఈ సచివాలయానికి రూ.40 లక్షలు మంజూరయ్యాయని చెప్పినా నా వార్డులో ఒక్క పని కూడా ప్రతిపాదించలేదు. అప్పుడు బాధపడ్డా.. పనులు అసంపూర్తిగా నిలిచిపోయే కంటే అస్సలు చేయకపోవడమే మంచిదైంది.

- పిల్లలమర్రి మురళీకృష్ణ, 9వ వార్డు కౌన్సిలర్

నిధులు రాకపోవడం వల్లే...

సచివాలయానికి రూ.40 లక్షలు ఇస్తామని చెప్పినా నిధులు రాలేదు. దీంతో ఆ పనులు చేయలేని పరిస్థితి వచ్చింది. కౌన్సిల్‌లో ఈ ప్రస్తావన వచ్చినా ఆ పనుల పూర్తి, ఇవ్వాల్సిన నిధులపై ఎలాంటి మార్గదర్శకాలు లేవు. అయితే అత్యవసరమైన పనులను సాధారణ, ఇతర నిధులతో పూర్తి చేయించేందుకు కృషి చేస్తాం.

- టి.నాగేంద్రకుమార్, పురపాలక కమిషనర్, కొవ్వూరు

పెండింగ్ బిల్లుల చెల్లింపునకు వినతి

చాగల్లు, న్యూస్‌టుడే: ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమంలో భాగస్వామ్యంగా అనేక పనులు చేసిన ప్రభుత్వ కాంట్రాక్టర్లు ఆర్థిక ఇబ్బందులతో ఉన్నారని సంబంధిత అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎం.వరప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం చాగల్లులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపులు జరగలేదన్నారు. దీంతో చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేని పరిస్థితి ఉందన్నారు. బకాయిలను చెల్లించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

పింఛనర్ల సమస్యలపై ముఖాముఖి

నిడదవోలు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పెన్షనర్ల సంఘ నిడదవోలు శాఖ సమావేశం సంఘ అధ్యక్షుడు బలగం అప్పారావు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఉప ఖజానా సీనియర్ సహాయకుడు రాంబాబు పాల్గొని పింఛనర్లతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్నింటికి పరిష్కారాలు సూచించారు. సమావేశంలో ప్రధానకార్యదర్శి కీర్తి ఆంజనేయులు, కోశాధికారి ఎలిసెల శేషగిరిరావు, నాయకులు ఎన్.విశ్వామిత్ర, సాయమ్మ, ఎన్.నరసింహమూర్తి, బొజ్జా పాపారావు, పొన్నా కృష్ణబాబు, మోహినీశ్వర్, పాండురంగారావు, శమంతకమణి, కొప్పుల వెంకటేశ్వరరావు, కుండపల్లి రంగాచార్యులు, షరీఫ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

డొక్కా సీతమ్మ అవార్డుకు న్యూటన్‌పాండు ఎంపిక

నిడదవోలు, న్యూస్‌టుడే: డొక్కా సీతమ్మ స్మారక అవార్డుకు తాడిమళ్ల జడ్పీ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు డాక్టర్ విప్పర్తి జజిక్ న్యూటన్‌పాండు ఎంపికైనట్లు ఫిలాంత్రోపిక్ సొసైటీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకుడు, ఛైర్మన్ అద్దంకి రాజా శనివారం తెలిపారు. న్యూటన్‌పాండు చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ అవార్డును అందిస్తున్నామన్నారు. ఈనెల 6న కాకినాడలో సీటీ, గ్రామీణ ఎమ్మెల్యేలు వెంకటేశ్వరరావు, పంతం నానాజీ, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ చేతుల మీదుగా అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.

మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి సత్యవతి

చాగల్లు, కొవ్వూరు పట్టణం: మహిళలపట్ల అమానుషంగా ప్రవర్తించినా, లైంగిక వేధింపులకు గురి చేసినా చట్టపరమైన చర్యలు తప్పవని జాతీయ న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్, నాలుగో అదనపు జిల్లా న్యాయమూర్తి డి.సత్యవతి పేర్కొన్నారు. కొవ్వూరులోని ఏబీఎన్, పీఆర్‌ఆర్ కళాశాలలో జాతీయ మహిళా కమిషన్, న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడారు. మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. గృహ హింసలకు పాల్పడితే పోలీసులకు ధైర్యంగా ఫిర్యాదు చేయాలన్నారు. ఉచిత న్యాయ సహాయం కోసం 15100 హెల్ప్‌లైన్ నంబరులో సంప్రదించవచ్చన్నారు. ఆర్డీవో రాణి సుస్మిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి.సాయికృష్ణ, కొవ్వూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వై.చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

నీరు నిలిచి రాకపోకలకు అవస్థలు



కొల్లరిలో రైల్వే అండర్ పాస్ వంతెన వద్ద నీరు చేరడంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమీపాన ఉన్న పొలాల కంటే ఈ అండర్‌పాస్ రహదారి పల్లంగా ఉండటంతో నీరు ఉబికి నిత్యం మోకాలి లోతున నిలిచిపోతోంది. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని గతంలో విద్యుత్తు మోటారు ఏర్పాటు చేసి నీరు బయటకు తోడే ఏర్పాట్లు చేశారు. కొంత కాలం తరువాత దానిని నిలిపివేశారు. దీంతో మళ్లీ మోకాలి లోతు నీరు నిలిచిపోవడంతో సమస్య ఎదురయ్యింది. అండర్‌పాస్‌లో నీరు లేకుండా చర్యలు తీసుకోవాలని పరిసర గ్రామాల ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఉండ్రాజవరం

అన్నపూర్ణ.. నమోస్తుతే

కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురం నియోజకవర్గాల పరిధిలోని పలు ఆలయాల్లో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మూడవరోజు అమ్మవారు అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ★ నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం కోటసత్తెమ్మ ఆలయంలో 219 మంది దంపతులు సహస్రనామ పూజల్లో పాల్గొన్నారు. డి.ముప్పవరం గరువు ప్రాంతంలో కనకదుర్గమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం ఆకట్టుకుంటోంది. ★ పెరవలి మండలం ముక్కామలలోని శ్రీధర్‌స్వామీజీ ఆశ్రమంలో అన్నపూర్ణాదేవిని వివిధ రకాల ఫలాలు సమర్పించారు. ★ ఉండ్రాజవరం మండలం మోర్తలో కొలువైన విజయకనకదుర్గమ్మ, ఉండ్రాజవరంలో కనకదుర్గమ్మకు కుంకుమ పూజలు, విశేష అలంకరణ చేశారు. లలిత సహస్రనామ పారాయణ చేశారు. ★ వేగేశ్వరపురంలోని మేదర్ల కాలనీ, మలకపల్లి, పెద్దేవం, తాళ్లపూడి, గజ్జరం, అన్నదేవరపేట, తాడిపూడి తదితర గ్రామాల్లో అమ్మవారి విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు, భజనలు చేశారు. ★ చాగల్లులో మహిళలు కుంకుమార్చన, సహస్రనామార్చన పూజలు శ్రీసూక్త విధానంగా నిర్వహించారు. ★ దేవరపల్లిలోని మూడు బొమ్మల సెంటర్, పల్లపువీధి రామాలయం, శ్రీ బాలదుర్గమ్మ, నిమ్మలపాటి దిబ్బ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అమ్మవార్లను కూటమి నాయకులు దర్శించుకున్నారు. ఆవపాడులోని విజయదుర్గాదేవి ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహించారు.

– న్యూస్‌టుడే, కొవ్వూరు, నిడదవోలు, పెరవలి, ఉండ్రాజవరం, చాగల్లు, తాళ్లపూడి, గోపాలపురం, దేవరపల్లి, నల్లజర్ల



నిడదవోలులో సహస్రనామ పూజల్లో భక్తులు



ప్రత్యేక అలంకరణలో కోటసత్తెమ్మ



ఉండ్రాజవరం కనకదుర్గ



మోర్తలో విజయకనకదుర్గ



చాగల్లులో...









తాళ్లపూడి, మూడు బొమ్మల సెంటర్, గోపాలపురం, చిప్పురుగూడెంలో అన్నపూర్ణాదేవిగా

ఇసుక అక్రమ తరలింపును అడ్డుకున్న గ్రామస్థులు



అడ్డుకున్న ఇసుక ట్రాక్టర్లు

నల్లజర్ల, న్యూస్‌టుడే: ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను సుభద్రపాలెం గ్రామస్థులు అడ్డుకున్న ఘటన మండలంలోని శనివారం రాత్రి చోటుచేసుకుంది. గత రెండు రోజులుగా గ్రామ శివారులోని ఎర్రకాలువ నుంచి ఇసుకను రాత్రి సమయంలో కొంతమంది యథేచ్ఛగా తరలిస్తుండంతో అడ్డుకుని రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చామని గ్రామస్థులు అంటున్నారు. ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం గంగవరానికి చెందిన రెండు ఇసుక తరలించే ట్రాక్టర్లు, లోడ్ చేసే ఒక బ్లేడ్ ట్రాక్టర్‌ను సుభద్రపాలెం దాటే సమయంలో అడ్డుకున్నారు. అక్కడకు చేరుకున్న వీఆర్వో మోహన్‌రావు ఆ ట్రాక్టర్లను తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు.

చిరస్మరణీయుడు చిన్నారావు

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: చిరస్మరణీయుడు మాజీ సర్పంచి బూరుగుపల్లి చిన్నారావు అని పలువురు వక్తలు కొనియాడారు. ఆయన జయంతి సందర్భంగా ఉండ్రాజవరం కూడలివద్ద, పంచాయతీ కార్యాలయం తదితర చోట్ల ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. గ్రామాభివృద్ధికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

గృహనిర్మాణ ఏఈగా శ్రీనివాసు

తాళ్లపూడి, న్యూస్‌టుడే: గృహ నిర్మాణశాఖ ఏఈగా జి.శ్రీనివాసు శనివారం బాధ్యతలు స్వీకరించారు. రాజమహేంద్రవరం అర్బన్ ఏఈగా పని చేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన సుబ్బరాజు చాగల్లు మండలానికి బదిలీ అయ్యారు.

విధుల్లోకి చేరిన పంచాయతీ కార్యదర్శులు

గోపాలపురం, న్యూస్‌టుడే: సాధారణ బదిలీల్లో భాగంగా వివిధ ప్రాంతాల నుంచి గోపాలపురం మండలానికి నలుగురు పంచాయతీ కార్యదర్శులు బదిలీపై వచ్చారు. గోపాలపురం పంచాయతీకి వి.అనురాధ, దొండపూడికి బి.వెంకటేష్, గంగోలుకు వైవి.అప్పారావు, గోపాలపురం సచివాలయం-3కి సిహెచ్. జగజ్జీవన్‌రావ్ శనివారం విధుల్లోకి చేరినట్లు మండల పరిషత్తు కార్యాలయ పరిపాలనాధికారి జి.రాజ్‌మనోహర్ తెలిపారు. ఇప్పటి వరకు గోపాలపురంలో పని చేసిన వెంకాయమ్మ వాదాలకుంట పంచాయతీ కార్యదర్శిగా బదిలీపై వెళ్లారు.

ఉచిత కంటి వైద్య శిబిరం నేడు

నల్లజర్ల, న్యూస్‌టుడే: లయన్స్‌క్లబ్ (దూబచర్ల), పార్డ్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ (నల్లజర్ల) ఆధ్వర్యంలో దూబచర్ల సంఘ మిత్ర పాఠశాలలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు శిబిర నిర్వాహకుడు అంబటి శ్రీనివాసరావు శనివారం తెలిపారు. ఈ శిబిరంలో పరమహంస యోగానంద కంటి ఆసుపత్రి (వేమగిరి) వైద్యులు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేస్తారన్నారు. మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నాలుగు దుకాణాల్లో చోరీ

పెరవలి: పెరవలి అభయాంజనేయస్వామి కూడలి వద్దగల జోళ్లు, కిరాణా, ప్లంబింగ్, ఇనుప దుకాణాలలో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. జోళ్ల షాపులో రూ.4వేలు, కిరాణా కొట్టులో రూ.2వేలు, మిగిలిన రెండు దుకాణాల్లోనూ కొంత నగదు పోయినట్లు యజమానులు చెబుతున్నారు. ఒక దుకాణంలో ఉన్న సీసీ కెమెరాలో దొంగతనం దృశ్యాలు నమోదయ్యాయి. దానిని బట్టి దొంగలు ఇరవై ఏళ్లలోపు వారై ఉంటారని అంచనా వేస్తున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అక్కా చెల్లెళ్లు.. కరాటేలో చిచ్చరపిడుగులు



సాధించిన పతకాలతో బొర్రా శ్రీవైష్ణవి, హర్షిత

చిరుప్రాయంలోనే కరాటేలో ప్రతిభ చాటుతున్నారు ఉండ్రాజవరం మండలం సత్యవాడకు చెందిన అక్కా చెల్లెళ్లు బొర్రా శ్రీవైష్ణవి, హర్షిత. పాల్గొన్న ప్రతి పోటీలోను బహుమతులు దక్కించుకొని అందరి మన్ననలు పొందుతున్నారు. పుట్టిన ఊరు, తల్లిదండ్రులు పోతురాజు, నాగలక్ష్మిలకు పేరు ప్రఖ్యాతులు తెస్తున్నారు. వీరిలో శ్రీవైష్ణవి ఏడు, హర్షిత అయిదు తరగతులు చదువుతున్నారు. అక్క బ్లాక్ బెల్ట్ సాధించటానికి దగ్గరలో ఉండగా.. చెల్లెలు బ్రౌన్-1 బెల్టు సాధించనుంది. వీరు ఇప్పటికే 24 పతకాలు సొంతం చేసుకున్నారు. శ్రీవైష్ణవి 8 బంగారు, 2 రజత, 4 కాంస్య పతకాలు.. హర్షిత 4 బంగారు, 4 రజత, 2 కాంస్య పతకాలు సాధించారు. ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న వీరు అక్కడి ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో కరాటేలో ప్రత్యేక తర్ఫీదు పొందారు. ఉత్తరప్రదేశ్‌లోని లక్నవు, వారణాశిలో రెండు పర్యాయాలు జరిగిన జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నారు. చెన్నైలోని సౌత్ ఇండియా కరాటే టోర్నీలో శ్రీవైష్ణవి బంగారు పతకం సాధించింది. వచ్చే డిసెంబరులో వారణాశిలో జరిగే నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్, వచ్చే ఏడాది మే నెలలో జరిగే మలేషియన్ ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలకు సిద్ధమవుతున్నట్లు ఆ చిన్నారులు తెలిపారు. క్రీడా కోటాలో ఉన్నతోద్యోగం సాధించడమే తమ లక్ష్యమని చెబుతున్నారు.

– న్యూస్‌టుడే, ఉండ్రాజవరం



వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం వద్ద విద్యార్థులు

విజ్ఞాన సందర్శన

నల్లజర్ల, న్యూస్‌టుడే: నల్లజర్ల ఏకేఆర్జీ డిగ్రీ కళాశాల (బోటనీ, జువాలజీ) విద్యార్థులు శనివారం వెంకట్రామన్నగూడెంలోని వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ఆ విశ్వవిద్యాలయంలో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పుట్టగొడుగులు, తేనెటీగలు, పెరటి కోళ్ల పెంపకం, సమీకృత వ్యవసాయ విధానాలు, పాడి పశువుల యాజమాన్యం తదితర యూనిట్లను సందర్శించి పనితీరును తెలుసుకున్నారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కరుణశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు దీప్తి, ప్రసాద్‌రెడ్డి, చిరంజీవి, సతీష్, రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తుప్పలు పెరిగి తిప్పలు

తాడిపర్రు, వెలగదుర్రు పుంతదారి అధ్వానంగా తయారైంది. ఇరువైపులా తుప్పలు పెరగడంతో అరటి ఉద్యాన పంట ఉత్పత్తుల లోడు వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఎదురవుతోంది. బాగు చేయించాలని పరిసర గ్రామాల రైతులు కోరుతున్నారు. పంచాయతీ అభివృద్ధి చేయిస్తామని ఏఈ నారాయణ తెలిపారు. - న్యూస్‌టుడే, ఉండ్రాజవరం



పుంతదారిలో ఇలా...

గుంత.. ప్రమాదాల చింత



దేవరపల్లి మండలం చిన్నాయిగూడెంలోని ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న పైపులైన్‌వాల్వ్ గుంతపై సిమెంట్ పలక విరిగిపోవడంతో ప్రమాదం జరిగే అవకాశం ఉంది. నిడదవోలు నుంచి పోలవరం వెళ్లడానికి వాహనదారులు ఈ మార్గం ఉపయోగిస్తున్నారు. ఇది ప్రధాన మార్గం కావడంతో నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటుంది. పలక విరిగిన ప్రాంతంలో ఓ కర్ర ఏర్పాటు చేసి ఎర్రటి వస్త్రం కట్టారు. రాత్రి వేళల్లో ఇది కనపడక ప్రమాదాల బారిన పడుతున్నామని, అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి అమ్మిరాజును వివరణ కోరగా సమస్యను పరిశీలించి వెంటనే పలకను ఏర్పాటు చేస్తామన్నారు. - న్యూస్‌టుడే, దేవరపల్లి

తాగునీరు తేవడానికి వెళ్లి..

● ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొని యువకుడి మృతి



బల్లా రవి (పాత చిత్రం)

చాగల్లు, న్యూస్‌టుడే: వ్యవసాయ పనులు ముగించుకొని ఇంటికొచ్చిన తర్వాత భార్యతో కలిసి ద్విచక్ర వాహనంపై వెళ్లి తాగునీరు తెచ్చుకోవడం ఆయన అలవాటు. అందుకు భిన్నంగా శనివారం భార్య వారిస్తున్నా వినకుండా ఒక్కడే బయలుదేరారు. తిరుగు ప్రయాణంలో ఆయన నడుపుతున్న వాహనాన్ని ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనచోదకుడు ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడి మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కొవ్వూరు మండలం దొమ్మేరుకు చెందిన బల్ల రవి (37) వ్యవసాయ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. రోజూ మాదిరిగానే పనులు ముగించుకుని ఇంటికి వచ్చిన ఆయన కొవ్వూరులోని చేతి పంపు నుంచి తాగునీరు తీసుకు వచ్చేందుకు ద్విచక్ర వాహనంపై బయలుదేరి వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో దొమ్మేరు గ్రామ శివారులో ఎదురుగా వచ్చిన గుర్తు తెలియని ద్విచక్ర వాహన చోదకుడు ఢీకొట్టాడు. దీంతో రవి నడుపుతున్న వాహనం అదుపుతప్పి రోడ్డుపై పడిపోవడంతో ఆయన తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఆస్పత్రికి తరలించగా వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. సంఘటనా స్థలంలో రవి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన మోటారుసైకిల్‌దిగా భావిస్తున్న నంబరు ప్లేటుతోపాటు గాజులు, ఇతర వస్తువులు లభ్యమైనట్లు పలువురు తెలిపారు. సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. రవికి వృద్ధురాలైన తల్లి, భార్య, ఇద్దరు చిన్న పిల్లలున్నారు. గతేడాది రవి సోదరుడు మృతి చెందాడు. అంతలోనే ఇలా జరగడం ఆయన కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేకున్నారు.

వాహనం అదుపుతప్పి మరొకరు...

పామర్రు, న్యూస్‌టుడే: కె.గంగవరం మండలం కోట రాజవైరి అక్విడక్ట్ ప్రాంతంలో మలుపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కొవ్వూరు కొత్తపేట వీధికి చెందిన కౌజు ఆనంద్(20) మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి మోటారు సైకిల్‌పై యానాం నుంచి కోటిపల్లి వైపునకు ఆనంద్, రాబాక సందీప్‌లు వస్తున్నారు. అక్కడ మలుపు గమనించకపోవడంతో వాహనం అదుపుతప్పి గోడను బలంగా ఢీకొంది. ఆ ఘటనలో సందీప్ కాలువలో పడిపోగా ఆనంద్ తల వంతెన గోడకు ఢీకొట్టి అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పంపించి అయిన తరువాత బంధువులకు అప్పగించామని ఎస్సై షేక్ జానీబాషా తెలిపారు.

యువతి అదృశ్యంపై కేసు

చాగల్లు, కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : యువతి అదృశ్యంపై పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల ప్రకారం కొవ్వూరు మండలం దొమ్మేరుకు చెందిన యువతి ఈనెల 3వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. పరిసరాల్లోను, బంధువుల ఇళ్లల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పి.విశ్వం తెలిపారు.

పొగాకు నాట్లకు సర్వం సిద్ధం

✦ పెరగనున్న పంట విస్తీర్ణం



నాట్లుకు సిద్ధమైన పొగాకు నారు

గోపాలపురం, న్యూస్‌టుడే: వర్జీనియా పొగాకు 2023-24 సీజన్‌కు సంబంధించి రైతులకు బాగానే గిట్టుబాటు అయ్యింది. సుమారు 10 నెలలపాటు సాగు చేసిన రైతులు క్యూరింగ్ అనంతరం వేలం కేంద్రానికి తరలించగా పలికిన ధర చూసి హర్షం వ్యక్తం చేశారు. మార్చి 6వ తేదీన పొగాకు కొనుగోళ్లు ప్రారంభించినా నేటికి అమ్మకాలు జరుగుతున్నాయి. ఒక పక్క కొనుగోలు జరుగుతున్నప్పటికి మరో పక్క 2024-25 సీజన్‌కు సంబంధించి నాట్లు వేయడానికి రైతులు సిద్ధపడుతున్నారు. దీంతో వచ్చే ఏడాది పంట సాగు గతంతో పోలిస్తే 30శాతం పెరిగే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు.

160 హెక్టార్లలో నారుమళ్లు..

ఏటా అక్టోబరు మూడో వారం నుంచి పొగాకు నాట్లు మొదలు పెడతారు. ఈ ఏడాది లాభాలు చూసిన రైతులు మొదటి వారం నుంచే నాట్లు వేయడానికి సిద్ధపడుతున్నారు. గోపాలపురం, దేవరపల్లి పొగాకు వేలం కేంద్రాల పరిధిలో రైతులే స్వయంగా నారు పెంచి నాట్లు వేస్తారు. ఈ ఏడాది రెండు వేలం కేంద్రాల పరిధిలో సుమారుగా 160 హెక్టారులలో పొగాకు నారుమళ్లు ఏర్పాటు చేశారు. చాలా చోట్ల నాట్లు వేయడానికి నారు ఇప్పటికే సిద్ధం అయింది. దీంతో ఎకరానికి సరిపడే 6వేలు మొక్కలు మడుల మీద సుమారు రూ.3వేలు పలుకుతున్నాయి. గ్రీన్ షెడ్డులోని ట్రేలల్లో పెంచిన ఎకరానికి సరిపడే నారు రూ.8వేలు వరకు ప్రస్తుతం పలుకుతుంది. రానున్న రోజుల్లో ధర మరింత పెరిగే అవకాశం ఉంది.

ముహూర్తం కోసం ఎదురు చూపులు..

నాట్లు వేసే ప్రతి రైతు తప్పని సరిగా ముహూర్తం చూసుకుంటారు. ఆ సమయం కోసం ఇప్పటికే దుక్కులు సిద్ధం చేస్తున్నారు. గత రెండు రోజుల నుంచి ఏదో ఒక సమయంలో ముహూర్తం ఉండటంతో రెండు వేలం కేంద్రాల పరిధిలో సుమారు పది ఎకరాల వరకు నాట్లు వేశారు. వచ్చే మంగళవారం మంచి ముహూర్తాలు ఎక్కువగా ఉండటంతో ఆ రోజు వందలాది ఎకరాల్లో పొగాకు నాట్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు రైతులు చెబుతున్నారు.